01ATP17F_01ATP17F.qxd 17-01-2023 PM 10:50 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
బుధవారం 18 జనవరి 2023 పేజీలు : 04

తోపుదుర్తిలో ఘనంగా ప్రారంభమైన పెద్దమ్మతల్లి ఊరి దేవర ఉత్సవ వేడుకలు

తోపుదుర్తిలో ఆంజనేయస్వామికి జ్యోతులు,భోనాలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు,గ్రామస్తులు

ఆత్మకూరు జనవరి 17 ప్రభాతవార్త

మండల పరిధిలోని తోపుదుర్తి గ్రామంలో మంగళవారం రాప్తాడు నియోజవర్గం ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఆధ్వర్యంలో రెండు రోజులు పాటు జరిగే పెద్దమ్మ తల్లి ఊరి దేవర ఉత్సవ వేడుకలు ఘనంగా ప్రారంభ మయ్యాయి. ఉదయం 7 గంటలకు ఆంజనేయస్వామికి జ్యోతులు కార్యక్ర మం నిర్వహిం చారు.అనంతరం ఏర్పాటుచేసిన పూజకార్యక్రమంలో ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి కుటుంబ సభ్యులు తండ్రి ఆత్మారాంరెడ్డి, అన్నలు రాజ శేఖర్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి,గ్రామస్తులు పాల్గొన్నారు.కులాలు, మతాలకు పార్టీలకతీతంగా గ్రామస్తులు కలసి 140ఏళ్లు తర్వాత బొడ్రాయి, ఊరిదేవర నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి తెలిపారు .ప్రతి ఒక్కరిని వ్యక్తిగతంగా పిలవలేకపోతున్న ఇది మన అందరిదిగా భావించి నాతో పాటు వెన్నంటి నడిచిన నాయకులు,కార్యకర్తలు అభిమా నులు ఇదే నా ఆహ్వానంగా భావించి ఊరిదేవరకు వచ్చి మా కుటుంబమంతా ఏర్పాటుచేసిన విందులో పాల్గో న్నాలని కోరారు.

వరద ముంపునకు శాశ్విత పరిష్కారానికి చర్యలు

- నాటి పాలకుల వైఫల్యమే వరద ముంపునకు కారణం - అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

లబ్దిదారులకు సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే అనంత

అనంతపురం, జనవరి 17
ప్రభాతవార్త బ్యూరో

ఇటీవల కురిసిన వర్షాలకు నగరంలోని పలు ప్రాంతాలు వరద ముంపునకు గురయ్యాయని, అలాంటి సమస్య భవిష్యత్తులో తలెత్తకుండా శాశ్వత పరిష్కారం చూపించే దిశగా చర్యలు చేపడుతున్నామని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. నగరంలోని 47వ డివిజన్‌లో స్థానిక కార్పొరేటర్ దుర్గా భవానితో కలిసి ఉదయం రాజీవ్ కాలనీలో సర్పంచు ఆశాభితో కలిసి సాయంత్రం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ఆయా కుటుంబాలకు అందుతున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ ఇదే సందర్భంలో స్థానికుల నుంచి సమస్యలు అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఇటీవల వరద ప్రభావం కారణంగా నగరంలోని 47వ డివిజన్తఓపాటు పలు ప్రాంతాలు వరద ముంపునకు గురి కావడానికి నాటి టీడీపీ నేతలే కారణమని ఆరోపించారు. గతంలో తాను ఎంపిగా, నారాయణరెడ్డి ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో నాటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 58 కోట్లు ప్రొటెక్షన్ వాల్ నిర్మాణానికి నిధులు విడుదల చేశారన్నారు. 2014 వరకు రూ.40 కోట్లు ఖర్చు చేసి కొంత మేర ప్రొటెక్షన్‌వాల్ నిర్మాణం చేపడితే తర్వాత అధికారంలోకి వచ్చిన టీడీపీ నేతలు ఆ నిధులను మళ్లించారని ఆరోపించారు. రూ.18 కోట్లు పూర్తిగా ఖర్చు చేయక పోవడం వల్ల నేడు రూ.40 కోట్లు వెచ్చించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇప్పటికే సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లామని, అంచనాలు తయారు చేయాలని సూచించారని, త్వరలోనే పనులు ప్రారంభిస్తామని స్పష్టం చేశారు. అలాగే 41, 47 డివిజన్ల పరిధజలో రూ.కోటి వ్యయంతో రోడ్లు, డ్రైనేజీలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. మూడున్నరేళ్ల పాలనలోనే నగరంలో రూ.600 కోట్ల వ్యయంతో రోడ్లు, డ్రైనేజీ పనులు చేపట్టడం జరిగిందని, ఇప్పటికే 50 శాతం పనులకుపైగా చేపటి ్టనట్లు తెలిపారు. ముఖ్యమంత్రి ప్రజా సంక్షేమ అభివృద్ధికి కృషి చేస్తుంటే.. ముఖ్యమంత్రి కుర్చీ కోసం టిడిపి అధ్యక్షులు చంద్రబాబునాయుడు, జనసేన అధ్యక్షులు పవన్‌కళ్యాణ్‌లు పాకులాడుతున్నారని ఆరోపించారు. 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు పనిచేశారని, ఏనాడూ ప్రజా సంక్షేమం, అభివృద్ధి గురించి ఆలోచించని పాపాన పోలేదన్నారు. అంతేకాకుండా రాష్ట్ర విభజన తర్వాత జనసేన, బిజెపిలు కలిసి పనిచేశాయని నాడు పవన్ కళ్యాణ్ ప్రజా సమస్యల పట్ల ఎందుకు ప్రశ్నించ లేక పోయారన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపడుతున్న ప్రజా సంక్షేమ పాలనతో వస్తున్న ఆదరణ చూసిఓర్వలేక కుట్రలు, కుతంత్రాలకు ప్రతిపక్ష నేతలు తెరలేపుతున్నారన్నారు. ప్రజా మద్దతు ఉన్నంత కాలం వారి కుటిల యత్నాలు ఫలించవని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో నగర మేయర్ మహ్మద్ వసీం, డిప్యూటీ మేయర్లు, పలువురు కార్పోరేటర్లు, వైసీసి నేతలు పాల్గొన్నారు. .

రాయదుర్గం స్టేషన్‌లో గొర్రెల దొంగ ఆత్మహత్య

- అనుమానం వ్యక్తం చేస్తున్న మృతుని బంధువులు
- సిఐతోపాటు ఇద్దరు కానిస్టేబుల్, హోంగార్డు సస్పెన్షన్
-మృతునిపై ఆర్డీవోకు విచారణకు ఆదేశాలు
- జిల్లా ఎస్పీ కానిగేపల్లి పక్కిరప్ప

లాకప్‌లో మృతి చెందిన రామాంజినేయులు

రాయదుర్గం, జనవరి 17 ప్రభాతవార్త

రాయదుర్గం పోలీసు స్టేషన్‌లో మంగళవారం తెల్లవారుజామున 2 గంటల నుంచి 2.30 గంటల మధ్య గొర్రెల అపహరణ కేసులో నేరస్తుడు అయిన రామాంజినేయులు (28) పోలీసు కస్టడిలో ఉన్న సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడి మృతి చెందాడు. రాయదుర్గం స్టేషన్ పరిధిలోని పై తోట ప్రాంతంలో అనంతపురం జిల్లా ఆత్మకూరు మండలం సనప గ్రామానికి చెందిన శ్రీనివాసులు రామాంజినేయులు ఇద్దరు గొర్రెలను దొంగతనం చేస్తుండగా నేరస్తులను స్థానికులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుని రాయదుర్గం అర్బన్ పోలీసులకు అప్పజెప్పారు, నేరాలను పాల్పడిన వీరిపై సోమవారం పోలీసులు కేసు నమోదు చేశారు. రామాంజినేయులతోపాటు సహ నిందితుడు శ్రీనివాసులును అరెస్టు చేశామని సెక్షన్ 379 కింద ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఈసంఘటనపై అనంతపురం జిల్లా ఎస్పీ కాగినేని పల్లి పక్కిరప్ప రాయదుర్గం అర్బన్ పోలీస్ స్టేషన్‌లోని మృతుడు ఆత్మహత్యకు పాల్పడిన కంప్యూటర్ రూములు పరిశీలించారు. అనంతరం మీడియాతో ఆయన మాట్లాడుతూ నిందితులిద్దరిని విచారించిన పోలీసులు వారిని రాయదుర్గం అర్బన పోలీస్ స్టేషన్‌లోని రెగ్యులర్ లాకప్‌లో ఉంచకుండా, రాత్రి స్టేషన్‌లోని కంప్యూటర్ గదిలో బంధించారు. తెల్లవారుజామున 2 గంటల సమయంలో నిందితుడు రామాంజినే యులు తన సొంత లుంగీతో ఫ్యాన్‌కు ఉరివేసుకున్నాడు. ఇది ముమ్మాటికి పోలీసు అధికారుల నిర్లక్ష్యమేనని ఆయన తేల్చి చెప్పారు.పోలీస్ స్టేషన్ ఆవరణలో ఈ ఘటనకు దారిసిన స్టేషన్ హౌస్ ఆఫీసర్ సర్కిల్ ఇన్సిస్పెక్టర్ శ్రీనివాసులతో పాటు ఇద్దరు కానిస్టేబుళ్లను హోంగార్డు విధుల పట్ట నిర్లక్ష్యంగా వ్యవహరించినందుకు విచారణ పెండింగ్‌లో ఉన్నందున వారిని సస్పెండ్ చేసినట్లు తెలిపారు. మెజిస్ట్రేట్ విచారణ కొరకు ఆర్డిఓను మృతికి సంబంధించి విచారణ చేపట్టాలని ఆదేశించినట్లు తెలిపారు. అనంతపురం నుంచి సబ్ పోలీసు అధికారుల విచారణతో చేయించడం జరుగుతుంది. ఎన్‌హెచ్‌ఆర్‌సీ నిబంధన ప్రకారం వీడియో తీస్తూ పోస్టు మార్టం డాక్టర్ల టీము, పోలీస్ అధికారులు, మెజిస్ట్రేట్ అధికారి మృతుల బంధువుల సమక్షంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పోలీసులు కూడా బాధ్యత వహించి ఉంటే వారిని కూడా సస్పెండ్ చేస్తామన్నారు. అనంతరం ఆసుపత్రిలో మృత దేహాన్ని ఆయన పరిశీలించారు.

విలేకర్లతో మాట్లాడుతున్న ఎస్పీ పక్కిరప్ప

ఆలయాల అభివృద్ధికి పాటుపడుతాం

- పిజేఆర్ ట్రస్టు వ్యవస్థాపకులు పెరుమాళ్ల జీవానందరెడ్డి

పెరుమాళ్ల జీవానందరెడ్డికి స్వాగతం పలుకుతున్న ఆలయ కమిటీ సభ్యులు, అమ్మవార్లకు హారతి ఇస్తున్న పెరుమాళ్ల జీవానందరెడ్డి

పామిడి, జనవరి 17 ప్రభాతవార్త

దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తూనే నిరుపేదల అభ్యున్నతికి పాటుపడుతున్నామని తెలుగుదేశంపార్టీ సీనియర్ నాయకులు, పిజేఆర్ ట్రస్టు వ్యవస్థాపకులు పెరుమాళ్ళ జీవానందరెడ్డి పేర్కొన్నారు. పట్టణ శివారుప్రాంతమైన కొండూరు రోడ్డులో వెలసిన శ్రీ అంకాలమ్మ శ్రీ కుంటెమ్మ అమ్మవార్ల 15వ జాతర పురష్కరించుకుని మంగళవారం సాయంత్రం దేవాలయానికి చేరుకున్న టిడిపి సీనియర్ నాయకులు, పిజేఆర్ ట్రస్టు వ్యవస్థాపకులు పెరుమాళ్ళ జీవానందరెడ్డి అమ్మవార్లను దర్శించుకుని హారతి ఇచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతిఏటా జరుగనున్న జాతరకు పెద్దఎత్తున భక్తులు తరలిరావటం శుభపరిణామం అన్నారు. సమాజంలో విలువలతో జీవించటం చాలా ముఖ్యమని తెలియజేస్తూ ప్రతిమనిషిలో దాగివున్న నేపుణ్యాన్ని వెలికితీసి వారిని సేవా మార్గంవైపు నడిపిస్తూ ప్రజాశ్రేయస్సు కోసం నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ఆపదలో ఉన్నవారిని ఆదుకుంటూనే సామాజిక సేవలను కొనసాగిస్తూ దేవాలయాల అభివృద్ధికి ఎల్లవేళలా ముందుంటామని పెరుమాళ్ళ జీవానందరెడ్డి వెల్లడించారు. అంతకుముందు ఆలయ కమిటీ సభ్యులు పెరుమాళ్ళ జీవానందరెడ్డికి స్వాగతం పలుకుతూ ఘనంగా సత్కరించారు. టిడిపి నాయకులు, పిజేఆర్ ట్రస్టు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

"స్పందన"లో సెలవులు వద్దు

-గృహ నిర్మాణ లక్ష్యాన్ని అధిగమించండి
-ఆధార్ కార్డ్ నూటికి నూరు శాతం అప్‌డేట్ చేసుకోండి
-జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్



స్పందన ఫిర్యాదులను స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్

శ్రీసత్యసాయిజిల్లా, జనవరి 17, ప్రభాతవార్త ప్రతినిధి:

స్పందన జరిగే సమయంలో ఎవ్వరికీ సెలవులు ఇవ్వరాదని, ప్రతి ఒక్క అధికారి ఈ కార్యక్రమంలో పాల్గొనాలని జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ ఆదేశించారు. మంగళవారం పుట్టపర్తిలోని కలెక్టరేట్ నందు వీడియో కాన్ఫరెన్స్ మాలులో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ 52 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, స్పందన గ్రీవెన్స్ అర్జీలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. అనంతరం కలెక్టర్ ఛాంబర్ నందు నవరత్నాల పథకాల అమలులో భాగంగా జగనన్న హౌసింగ్ కాలనీల్లో గృహ నిర్మాణ పనులు,జాతీయ ఉపాధిహామీ, వివిధ అభివృద్ధి పురోగతిపై ఆర్‌డిఓలు, మున్సిపల్ కమీషనర్లు, నియోజకవర్గ స్థాయి, మండల స్థాయి అధికారులతో జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సమావేశంలో హౌసింగ్ అధికారి చంద్రమౌళేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పేదలందరికీ ఇళ్ళు పథకంలో భాగంగా రూపుదుద్దికుంటున్న జగనన్న హౌసింగ్ కాలనీల్లో గృహ నిర్మాణ పనులను వేగవంతం చేయాలన్నారు. ఇళ్ళనిర్మాణల పురోగతిలో వెనుకబడితే చర్యలు తప్పవని, సత్వరమే ప్రారంభింపజేయాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ నందు గైర్హాజరైన ఇంజీనిరింగ్ అసిస్టెంట్లకు తాకీదు ఇవ్వాలని ఆదేశించారు. ఇసుక కొరత రాకుండా చూసుకోవాలని, గోరంట్ల, పెనుకొండ, ముదిగుబ్బ, రామగిరి, బుక్కపట్నం, ఎపిఎంలు, హౌసింగ్‌లబ్ధిదారులకు డిఆర్‌డిఎ సంస్థ నుండి ఆర్థిక పరపతి సౌకర్యంఏర్పాటు చేయాలని ఆదేశించారు. 23వ తేది మరియు 30వ తేదీన గృహ నిర్మాణాలపనులపై సమీక్ష సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యత భవన నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేయాలని, పెండింగ్‌లో ఉన్న గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వైఎస్ఆర్ హెల్త్ క్లీనిక్‌లు, తదితర ప్రాధాన్యత ప్రభుత్వ భవనాలను వెంనటే వేగంగా పూర్తి చేయాలన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం ద్వారా మంజూరైన పనులు వెంటనే మొదలు పెట్టాలని,నాడు-నేడు క్రింద పాఠశాలల్లో చేపట్టిన వివిధ రకాల అభివృద్ధి పనులను వేగంగా చేపట్టాలన్నారు. ఆధార్ కార్డులను నూటికి నూరుశాతం అప్‌డేట్ చేసుకోవాలని, ఈ నెల 23వ తేది కలెక్టరేట్‌లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఉన్నతాధికారులు, ఇతరుద్యోగస్తులు, సిబ్బంది ఆధార్ నమోదు కేంద్రం నందు ఆధార్ కార్డు అప్‌డేట్ చేసుకోవాలని తెలిపారు. 19వ తేదిన, 21న, 24న ఆయా గ్రామ సచివాలయాల్లో ఆయా పాఠశాలల్లో ఆధార్ కార్డు అనుసంధానం 100 శాతం నమోదు ప్రక్రియ శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామని, ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ నెల 25వ తేదిన జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించాలని అధికారులు ఆదేశించారు. జిల్లా స్థాయిలో బూత్‌లెవల్ స్థాయిలో కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు.

నకీలీ డాక్యుమెంట్లతో స్థలాలు కాజేసే ముఠా గుట్టు రట్టు

- సూత్రదారితో పాటు 8 మంది అరెస్టు

అనంతపురం క్రైం, జనవరి 17 ప్రభాతవార్త

నకీలీ డాక్యుమెంట్లు సృష్టించి విలువైన ఇంటి ప్లాటును కాజేసేందుకు యత్నించిన ముఠా గుట్టు రట్టు చేశామని, సూత్రదారితోపాటు 8 మందిని అరెస్టు చేసినట్లు అనంతపురం రూరల్ పోలీస్‌స్టేషన్ సిఐ విజయ్‌భాస్కర్ గౌడ్ తెలిపారు. మంగళవారం నగరంలోని అనంతపురం రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్సైలతో కలిసి ఏర్పాటు చేసిన విలేకర్లు సమావేశంలో సిఐ ఇందుకు సంబంధజంచిన పూర్తి వివరాలను వెళ్లడించారు. ఉరవకొండకు చెందిన ప్రైవేట్ సర్వేయర్ ఎస్.మహ్మద్ రఫి అలియాజ్ రఫి అనునతడు భూముల సర్వేల కొరకు వెళ్లినప్పుడు, చుట్టుపక్కల వున్న విలువైన భూములు, ఇంటి ప్లాట్లు గురించి వాకబు చేసి, నకీలీ పత్రాలు సృష్టించి ఆ భూములు/ప్లాట్లు కాజేయడంలో సిద్దహస్తుడు. ఆ క్రమంలో గత సంవత్సరం మహ్మద్ రఫీ ప్లాట్ల సర్వే కొరకు రాదాపల్లి గ్రామ పొలాల్లోని సైట్ నెంబర్ 133-3కి వెళ్లి అక్కడి పాత లే ఔట్ నందలి ఇంటిప్లాట్లు సర్వే చేస్తూ, పక్కన ఉన్న 6 సెంట్ల విస్తీర్ణం కలిగిన ఇంటిప్లాటు గురించి వివరాలు సేకరించి, సదరు ప్లాటు ఓనరు జి.శివయ్య, అతని కుటుంబీకులెవరూ ప్లాట్ గురించి పట్టించుకోలేదని తెలుసుకుని, నకలు ద్వారా ప్లాటు రిజిస్టర్ డాక్యుమెంటు తీసుకుని, నకిలీ పత్రాలు, నకిలీ ఓనర్లను చూపి ఎవరికైనా ప్లాటు అమ్మి లక్షల్లో డబ్బు సంపాదించాలని, తనకు పరిచయం ఉన్న అనంతపురంకు చెందిన పార్వతమ్మను కలిసి, తన ప్లాన్ చెప్పి, తనకూ భాగం ఇస్తానని, ఆమె ద్వారా అనంతపురంకు చెందిన సుల్తాన్, గంగమ్మ, కవిత అను వారిని ఒరిజినల్ ఒనరు శివయ్య ఫ్యామిలీ సర్టిఫికెట్, శివయ్య కూతురు సుజాత డెట్ సర్టిఫికెట్‌లను కూడా తన ల్యాప్‌టాప్‌లో ఫోటో షాప్ ఎడిటింగ్ ద్వారా తయారు చేసి, రఫికి తెలిసిన రియల్ ఎస్టేట్ బ్రోకర్లు ఉరవకొండ మండలం వెలిగొండకు చెందిన బోయ శేఖర్, ఎర్లస్వామి, వడ్డే శివలకు విషయం చెప్పి, వారితో పథకం వేసి వారి ద్వారా ప్లాటు కొనుగోలు దారుడైన అనంతపురం, తారకరామారావు నగర్‌కు చెందిన లక్ష్మినారాయణకు నకిలీ ఇంటి పత్రాలు చూపి గత సంవత్సరం అక్టోబర్ 22న అనంతపురంలో కలిసి, నకిలీ ఓనర్లను కారులో తీసుకుని వచ్చి ప్రవేశ పెట్టి, కలరు జెరాక్స్ డాక్యుమెంట్లు చూపి ఒక సెంటు 10లక్షల చొప్పున 6 సెంట్లు ప్లాటును అతనితో అగ్రిమెంట్ అడ్వాన్స్‌గా 15లక్షల డబ్బులు తీసుకుంటున్నట్లు అగ్రిమెంట్ రాసుకుని నకిలీ ఓనర్లు చేసి సంతకాలు చేయించి, డబ్బు తీసుకుని అడ్వాన్స్ మరో 10 లక్షలు కావాలని అడగగా, లక్ష్మినారాయణ ప్లాటు ఒరిజినల్ డాక్యుమెంట్ తెస్తే ఇస్తానన్నాడు. దాంతో సదరు రఫి ప్లాట్ ఒరిజినల్ డాక్యుమెంట్లు తయారు చేయుటకు, పార్వతమ్మ తనకు తెలిసిన ప్రతాప్‌రెడ్డి ద్వారా పాత స్టాంప్ పేపర్లు, రబ్బరు సీల్లు అనంతపురంలో తయారు చేయించి, రాసి స్వయంగా పార్వతమ్మ ఇంటికి వచ్చి, పార్వతమ్మ మనువరాలు హారిక భవాని చేత పాత స్టాంప్ పేపర్లపై కలరు జెరాక్స్ డాక్యు మెంట్‌లో ఉన్న మేటర్ అంతా సంతకాలతో సహా బాల్ పాయింట్ పెన్‌తో హారిక భవాని చేత రాయించి, సీల్లు వేసి ఆ తర్వాత సదరు డాక్యుమెంట్‌ను ఒరిజినల్ డాక్యుమెర్‌గా చెబుతూ నకిలీ ఒనరు ముత్తుమారన్ అలియాజ్ సుల్తాన్ చేత లక్ష్మినారా యణకు ఇప్పించగా, వాటిని నకిలీవిగా గుర్తించిన బాధితుడు లక్ష్మినారాయణ తనకు ప్లాటు వద్దు, తన డబ్బు వెనుకకు ఇవ్వమని గొడవపడటంతో, త్వరలో ఇస్తామని పై వారందరూ వెళ్లిపోయారు.

ఆ డబ్బు ఇవ్వకపోవడతంఓ, ఫిర్యాది జనవరి 12న అనంతపురం రూరల్ పోలీస్‌స్టేషన్‌లో పై వారి మోసం గురించి ఫిర్యాదు చేయడంతో కేసు సిఆర్ నెం.6/2023 యు/ఎస్ 416, 417, 420, 464, 465, 467, 468, 471, 471 1/డబ్ల్యూ 34 ఐపిసి కేసుగా నమోదు చేసి దర్యాప్తు చేడమైందన్నారు. మంగళవారం ఉదయం రాబడిన సమాచారం మేరకు పై తెలిపిన ముద్దాయిలను సత్యదేవ నగర్, అనంతపురంలో ముద్దాయి పార్వతమ్మ ఇంటి ముందు పెద్ద మనుషుల సమక్షంలో అదుపులోకి తీసుకుని, వారి నేర ఒప్పుదల మేరకు కేసులో ముద్దాయిలుగా గుర్తించి, అరెస్టుకు గల కారణాలు తెలిపి 11 ఎఎం గంటలకు అరెస్టు చేయడమైందని తెలిపారు. అనంతపురం జిల్లా ఎస్పీ పక్కిరప్ప కాగినెల్లి డిఎస్పీ పర్యవేక్షణలో రూరల్ ఇన్స్‌పెక్టర్ కె.విజయ భాస్కర్‌గౌడ్ ఆధ్వర్యంలో ఫోర్జరీ, చీటింగ్ కేసును ఛేదించి, ముద్దాయిలను అరెస్టు చేసిన ఎస్ఐలు నబీ రసూల్, చలపతి, సిబ్బందిని జిల్లా టిఎస్‌పి ప్రశంసించారు.

మాట్లాడుతున్న సిఐ విజయభాస్కర్‌గౌడ్

అంగరంగ వైభవంగా తెప్ప మహోత్సవం
వైసిపి ఆగడాలను అడ్డుకుంటాం
టీడీపీ పార్టీ చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించండి
ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు
4

పెన్నో అహోబిలం పూజారుల చర్యలను ఖండించిన ఏపిడబ్ల్యూజే

-ఉరవకొండ రిపోర్టర్ ఆనందరావుపై తప్పుడు ఆరోపణలను ఖండించిన యూనియన్
- వాస్తవాలను విచారించి చర్యలు తీసుకోవాలని ఎస్పీకి ఫిర్యాదు

అనంతపురం క్రైం, జనవరి 17 ప్రభాతవార్త

ఉరవకొండ వార్త రిపోర్టర్‌గా పనిచేస్తున్న కె.ఆనందరావుపై పెన్నోభిలం పూజారులు చేస్తున్న తప్పుడు చర్యలను ఏపియుడబ్ల్యూజే జిల్లా శాఖ ఖండిస్తూ మంగళవారం అనంతపురం జిల్లా ఎస్పీ డా.పక్కిరప్పని కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఉరవకొండ మండలం పెన్న అహోబిలం దేవాలయంలో జరుగుతున్న అక్రమాలపై వార్త రిపోర్టర్ కె.ఆనందరావు పలు వార్తలు రాయడం జరిగింది అన్నారు. పూజారుల వ్యవహారి శైలిపైన అక్కడ జరుగుతున్న అక్రమాలపైన వార్త లు రాసినందుకు ప్రతిగా కొన్ని రోజులుగా మానసికంగా రిపోర్టర్‌ని ఇబ్బ ందులకు గురి చేస్తున్నారన్నారు. అందులో భాగంగా మంగళవారం ఉరవకొ ండలో అర్చకులు ర్యాలీ చేస్తూ రిపోర్టర్ బెదిరిస్తున్నారని, డబ్బులు డిమాండ్ చేస్తున్నారని తప్పుడు ఆరోపణలు చేస్తూ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం జరిగిం దన్నారు. అర్చకుల వ్యవహార శైలి పైన దేవాలయంలో జరుగుతున్న దేవాలయంలో అక్రమాలుపైన విచారణ జరిపి చర్యలు తీసుకో వాలని కోరారు. జిల్లా ఎ స్పీ సానుకూలంగా స్పందిస్తూ ఉరవకొండ పోలీస్ అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. ఫిర్యాదుపై పారదర్శకంగా విచారణ జరిపి, అర్చకుల ఫిర్యాదుపై స్పందించాలని ఆదేశించారు. ఏపియుడబ్ల్యూజే నాయకులు ఇచ్చిన ఫిర్యాదుపైన నిష్పక్ష పాతంగా విచారణ జర పాలని ఆదేశించారు. కలిసిన వారిలో ఐజెయు సభ్యులు శ్రీనివాసరెడ్డి, ఏపిడబ్ల్యూజే నాయకులు పయ్యావులప్రవీణ్, చౌడప్ప, పూలశెటి ్ట చలపతి, కె.పి.కుమార్, మంజునాథ్, వార్త బ్యూరో ఇన్‌చార్జ్ భో గేశ్వర్‌రెడ్డి, జిల్లా మేనేజర్ మధుసూధన్, వార్త రిపోర్టర్ బి.మల్లేష్, కె.ఆన ందరావు, ఉరవకొండ పాత్రికేయులు జమీల్, సాయి, మధు తదితరులు పాల్గొన్నారు.

ఎస్పీకి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

ఆలయ నిర్మాణానికి రూ.50 వేలు విరాళం

హిందూపురం టౌన్, జనవరి 17 ప్రభాతవార్త

విరాళం అందచేస్తున్న ఆదినారాయణ

హిందూపురం పట్టణం త్యాగరాజనగర్‌లో పునర్ నిర్మిస్తున్న ఉమానర్మదేశ్వర శివాలయానికి విద్యుత్‌శాఖ రిటైర్డ్ ఉద్యోగి ఆదినారాయణ మంగళవారం 50 వేల రూపాయలను ఆలయ కమిటీ సభ్యులకు విరాళంగా అందచేశారు. ఈ సందర్భంగా దాత మాట్లాడుతూ తన సతీమణి ప్రమీలమ్మ జ్ఞాపకార్థం ఈ విరాళం అందచేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆదినారాయణకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వణికే ఓబవ జయంతి ఉత్సవాలు

అమరాపురం, జనవరి 17 ప్రభాతవార్త

మాజీ ఎమ్మెల్సీని సన్మానం చేస్తున్న దృశ్యం

మండల కేంద్రంలో మాల మహానాడు ఆధ్వర్యంలో మంగళవారం వణికే ఓబవ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం నందు ఉరుము కళాకారులు, కొమ్ము కళాకారులు, మాల మహానాడు నాయకులు మాల ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘం నాయకులు ఆధ్వర్యంలో వణికే ఓబవ జయంతి వేడుకల సందర్భంగా మండల కేంద్రంలో వణికే ఓబవ చిత్రపటాన్ని ర్యాలీ నిర్వహించి వివిధ సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుల తిప్పేస్వామి అగళి జెడ్పిటిసి ఉమేష్, మాజీ జెడ్పిటిసి నరసింహమూర్తి, మండల కన్వీనర్ గణష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ మాట్లాడుతూ చిత్ర దుర్గ సంస్థానంలో విజయ నగర సామ్రాజ్య చరిత్రలో సామంతరాజు, వీరమదకరి రాజ్యాన్ని కాపాడడంలో వణికే ఓబవ చేసిన సాహసం ద్వారా ఆ సామాజ్రాన్ని రక్షించించిన పేరు ప్రఖ్యాతులు అందుకున్నాయన్నారు. ఈ సందర్భంగా మాల మహానాడు నాయకులు పాండురంగమూర్తి, ఉరుముల హనుమంతరాయ, రాజశేఖర్, ఉపాధ్యాయ ఉద్యోగ సంఘం నాయకులు తిప్పేస్వామి, మల్లికార్జున తదితరులచే ఎమ్మెల్సీ గుండుల తిప్పేస్వామిని శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి కృష్ణమూర్తి, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు జయకుమార్, టిఎన్ఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నవీన్‌కుమార్, నాగరాజు, జిల్లా పార్లమెంటు తెలుగు యువత ఉపాధ్యక్షులు రఘు, సిద్దేష్, మల్లేష్ రంగనాథ్ పాల్గొన్నారు.

ఘనంగా శ్రీకృష్ణదేవరాయల జయంతి వేడుకలు

శ్రీకృష్ణదేవరాయలు జయంతి వేడుకలు జరుపుకున్న బలిజ కులస్తులు

మడకశిర టౌన్, జనవరి 17 ప్రభాతవార్త

శ్రీకృష్ణదేవరాయల పాలన స్ఫూర్తిదాయకమని నరసప్ప, వేదచలం, వెంకటేష్, వెంకట్రాది, సోము, శ్రీనివాసులు, రామాంజినేయులు, బలిజ కులస్తులు తెలిపారు. మడకశిర పట్టణంలో తేరువీధి శ్రీ వెంకటేశ్వర దేవాలయంలో శ్రీ కృష్ణదేవరాయల 552వ జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. మంగళవారం ఉదయం శ్రీ కృష్ణదేవరాయల జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. ఈ సందర్భంగా కాపు, బలిజ కులస్తులు మాట్లాడుతూ.. రాయల పాలను గురించి వివరించారు. దేశభాషలందు తెలుగు లెస్స అని మన మాతృభాష గొప్పదనాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన ఆంధ్రభోజుడు శ్రీకృష్ణదేవరాయలు అని కీర్తించారు. రత్నాలు రాసులుగా పోసి అమ్మినటువంటి ఘన చరిత్ర కేవలం శ్రీకృష్ణదేవరాయల వారికే దక్కింది. అంతే కాకుండా చెరువులు, కుంటలను తవ్వించడం, గొలుసుకట్టు కాల్వల నిర్మాణం ద్వారా వ్యవసాయాన్ని ప్రోత్సహించి దక్షిణ భారత దేశంలో కరువు లేకుండా చేసిన గొప్ప రాజు కృష్ణదేవరాయలు అని కొనియాడారు. ఆయన కాలం నాటి దేవరాయలు, పురాతన కట్టడాలు నేటికీ చెక్కు చెదరకుండా ఉన్న దేవాలయాలు, కనుకనే నేటికీ గొప్ప పరిపాలనాదక్షుడిగా ప్రపంచ చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో తిమ్మరాజు, శ్రీనివాసులు, మేఘన హోటల్ రమేష్, రవి, లక్ష్మిపతి, సూరి, తిమ్మరాజు మజ్జిగ దేవా, యశ్వంత్, బలిజ వీర మహిళలు శ్రీదేవి, వరలక్ష్మి, నాగమణి, గంగమ్మ, సౌభాగ్య, లక్ష్మి, రామలక్ష్మమ్మ, భాగ్య, సిద్దమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఆధార్‌ను అప్‌డేట్ చేసుకోండి

అగళి, జనవరి 17 ప్రభాతవార్త

ప్రభుత్వం ఆధార్ అప్‌డేట్‌ను తప్పనిసరి చేసింది. ఆధార్‌కార్డు తీయించుకుని 10 ఏళ్లు పూర్తి అయిన వారు తప్పనిసరిగా అప్‌డేట్ చేయించుకోవాలని ఎంపిడిఓ శ్రీనివాసరావు తెలిపారు. పదేళ్లలోపు ఉన్నవారు చేసుకోవచ్చు లేదా.. చేసుకోక పోవచ్చు. 10 ఏళ్లు పూర్తి అయితే తప్పనిసరి. ఆధార్‌కార్డులో పుట్టిన తేది, పేరు, డోర్ నెంబర్ ఇలాంటి తప్పులు దొర్లినా సరి చేసుకోవచ్చన్నారు. ఆధార్ అప్‌డేట్‌ను సచివాలయాల్లో చేస్తారని తెలిపారు. నెలలో నాలుగు రోజులు మాత్రం అప్‌డేట్‌కు అవకాశం కల్పించారు. అగళి సచివాలయంలో ఆధార్ అప్‌డేట్ 19న జరుపుతారు. అప్‌డేట్ కోసం ప్రతి ఒక్కరూ వేలి ముద్రలు వేయాల్సి ఉంటుందన్నారు. 20న నర్సాంబూది, 21న కోడిపల్లి సచివాలయాల్లో, 23న మరో సచివాలయం పేరు తెలియజేస్తామన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఓ తెలిపారు.

సచివాలయాలు సర్వీసుల్లో సన్నగిల్లుతున్నాయి

అగళి, జనవరి 17 ప్రభాతవార్త

సచివాలయాల్లో దాదాపు 400 నుంచి 500 సేవలను సచివాలయ ఉద్యోగులు ప్రజలకు అందించాలి. ఆ దిశగా జిల్లాలో సచివాలయ సేవలు అందించడంలో పూర్తిగా వెనుకబడిన మండలంలో రెండోస్థానం అగళి మండలానికి ఉంది. ప్రజలకు అవసరమైన సేవలను తప్పనిసరిగా చేయాలి. ప్రతిరోజు వందల్లో చేయాల్సిన సేవలను కేవలం అగళి మండలంలోని సచివాలయాల్లో 40 మాత్రమే అందిస్తున్నారని, ఇది మార్చుకుని ప్రతి సచిలయంలోనూ ప్రజలకు సేవలను మరింత ఉన్నతంగా అందించాలని ఎంపిఇఓ శ్రీనివాసరావు తెలిపారు. దీని కోసం ప్రత్యేకంగా సచివాలయ ఉద్యోగులతో సమావేశాలు ఏర్పాటు చేసి తప్పనిసరిగా ప్రజలకు సచివాలయాల ద్వారా సేవలు అందించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. పని చేసిన దానిలో జిల్లాలో మొదటి, ద్వితీయ స్థానం ఉండాలి, పనుల్లో వెనుకబడినట్లు జిల్లాలో ద్వితీయ స్తానంలో అగళి మండలం ఉంది. ఇది మార్చుకుని ఉద్యోగులు సేవలు అందించడంలో జిల్లాలోనే ప్రథమ స్థానాన్ని సాధించాలని ఎంపిడిఓ తెలిపారు.

కర్నాటక మద్యం తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్

-ద్విచక్రవాహనం స్వాధీనం

గోరంట్ల, జనవరి 17 ప్రభాతవార్త

కర్నాటక నుండి అక్రమంగా మద్యం తరలిస్తున్న ఆంజనేయులు అనే వ్యక్తిని కోరేవాండ్లపల్లి క్రాస్‌లో మంగళవారం సిఐ సుబ్బరాయుడు అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. సిఐ తెలిపిన వివరాల మేరకు ఒడిసి మండలం కొండకమర్ల గ్రామానికి చెందిన ఆంజనేయులు అనే వ్యక్తి ద్విచక్రవాహనంలో కర్నాటక రాష్ట్రం బాగేపల్లి నుండి 90 ఎంఎల్ 288 మద్యం ప్యాకెట్లు అక్రమంగా తరలిస్తుండగా అతన్ని అరెస్ట్ చేసి ద్విచక్రవాహనం సీజ్ చేసి కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సిఐ తెలిపారు.

19న యోగివేమన జయంతి వేడుకలు

-రెడ్డి జెఎసి ఆధ్వర్యంలో జయంతి వేడుకలకు భారీ ఏర్పాట్లు

-పట్టణంలో వేమన విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి

రెడ్డి సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

గోరంట్ల, జనవరి 17 ప్రభాతవార్త

ఈ నెల 19వతేదీ గురువారం యోగివేమన జయంతి వేడుకలను పట్టణంలోని ఎస్ఎల్ఎన్ ఫంక్షన్‌హాల్‌లో రెడ్డి జెఎసి ఆధ్వర్యంలో పెద్దఎత్తున నిర్వహించనున్నట్లు రెడ్డి జెఎసి నాయకులు పిలుపునిచ్చారు. పట్టణంలోని టిటిడి కళ్యాణ మండపంలో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో రెడ్డి ఎజెసి నాయకులు మాట్లాడుతూ మండలంలోని ప్రతి గ్రామం నుండి రెడ్డి కులస్తులు, కుల బాంధవులు ప్రతి ఒక్కరు హాజరై ఈ నెల 19న ఉయ్యాలవాడ యోగివేమన జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించి విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం యోగివేమన జయంతిని ఈనెల 19న అధికారికంగా సెలవుదినంగా ప్రకటిస్తూ జిఒ విడుదల చేసినందుకు హర్షం వ్యక్తం చేస్తూ ప్రతి ఒక్కరు పార్టీలకు అతీతంగా హాజరుకావాలని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జెఎసి నాయకులు పిలుపునిచ్చారు. అదేవిధంగా రెడ్డి కులస్తుల్లో కూడా చాలా నిరుపేద కుటుంబాలు వున్నాయని వారికి చేయూత అందించాలనే లక్ష్యంగా పార్టీలకు అతీతంగా రెడ్డి సోదరులు ఐక్యంగా కలిసి అడుగులు వేయాలని, 19న జరిగే ఈ కార్యక్రమంలో యోగివేమన విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కార్యాచరణ చేపట్టనున్నట్లు వారు తెలిపారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో రెడ్డి జెఎసికి సంబంధించి 2023 నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి జెఎసి నాయకులు, రెడ్డి కులస్తులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు పరామర్శించిన బి.కె.

నివాళులర్పిస్తున్న బి.కె టిడిపి శ్రేణులు

రొద్దం, జనవరి 17 ప్రభాతవార్త

మండల పరిధిలోని పెద్ద గువ్వల పల్లి గ్రామానికి చెందిన ఉప్పర హనుమంతరాయప్ప భార్య అశ్వర్థమ్మ క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ మంగళవారం మృతి చెందింది. అదే విధంగా రొప్పలా గ్రామానికి చెందిన హరిజన గోవిందు అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న శ్రీ సత్యసాయి జిల్లా టిడిపి అధ్యక్షులు బి.కె పార్థసారథి, పార్లమెంటు అధికార ప్రతినిధి రొద్దం నరసింహులు, మహిళా అధ్యక్షురాలు సుబ్బరత్నమ్మ, నియోజకవర్గ కమిటి అధ్యక్షులు చిన్నప్పయ్య, కన్వీనర్ నరహరి, హిమామ్, , పుల్చాదరి, ఎల్.వెంకటరాముడు. టి. రామాంజినేయులు, జిపి. నరసింహప్ప, టి. వెంకటేసులు, పాల నాగన్న, మూర్తి, నరసింహప్ప, టి. గోపి, వై. మూర్తి, జిపి. నాగరాజు, ఈ శంకరప్ప, హెచ్ నరసింహప్ప, బి. నగేష్, యు. మనీ, బిజి. రామాంజి, ఏ. వెంకటేష్ లు వెళ్లి మృతదేహాలకు పూల మాలలు నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి అధైర్య పడకండి టిడిపి పార్టీ అండగా ఉంటుందని బరోసా ఇచ్చారు.

గుండె పోటుతో చంద్ర మృతి

- నివాళర్పించి కుటుంబాన్ని పరామర్శించిన టిడిపి సవితమ్మ

రొద్దం, జనవరి 17 ప్రభాతవార్త

మృతుడుచంద్రకు నివాళులర్పిస్తున్న సవితమ్మ

రొద్దం మండలం కోగిరి గ్రామానికి చెందిన చంద్ర గుండె ఎలోటతో మంగళవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మ, సీనియర్ నాయకులు మాధవనాయుడు, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు ఆంజినేయులు, యాగంటి రెడ్డి, ఉద్దండప్ప,ఆంజినేయులు, వేణు గోపాల్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, రామాంజి, బలరాంరెడ్డి, గోవర్ధన్, రామకృష్ణ, నాగేష్, పార్థుయాదవ్‌లు మృతుడు చంద్ర భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళుర్పించి కుటుంబాన్ని పరామర్శించారు.

22న అమ్మవారి బ్రహ్మ రథోత్సవం

ప్రత్యేక అలంకరణలో వీరకేతమ్మ అమ్మవారు

మడకశిర టౌన్, జనవరి 17 ప్రభాతవార్త

మడకశిర మండలం కల్లుమరి గ్రామంలో వెలిసిన శ్రీవీరకేతమ్మ అమ్మవారి బ్రమరతోత్సవం ఈనెల 22వ తేదిన నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షులు గంగాధరప్ప, హరిలు తెలియజేశారు. మాఘ మాసం మొదటి ఆదివారం అమ్మవారి బ్రమరతో మధ్యాహ్నం 12:30 గంటలకు జరుగుతుందని తెలిపారు. బ్రహ్మరథ స్వాముల భాగంగా 21వ తేది శనివారం ఉదయం 10 గంటలకు కలశ స్థాపన, 11 గంటలకు కలుమరి గ్రామ పరిసర ప్రాంత భక్తులచే జ్యోతులు ఉత్సవం అనంతరం సర్వులకు అన్నదానం, సాయంత్రం 6 గంటలకు స్వామి వారి కళ్యాణోత్సవం నిర్వహిస్తారని పేర్కొన్నారు. 22వ తేది ఆదివారం ఉదయం అమ్మవారికి అభిషేకాలు, తోమాల సేవ, 8 గంటల నుంచి 11 గంటల వరకు నాగదేవత హోమం, చండీయాగం, రతంగ హోమం, అనంతరం మధ్యాహ్నం 12:30 గంటలకు అమ్మవారి బ్రహ్మోత్సవం నిర్వహించడం జరిగిందని కావున యావన్మంది భక్తులు ఈ రథోత్సవ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు.

ఘనంగా ఆంజనేయస్వామి ఉత్సవం

ఆంజనేయస్వామిని ఊరేగిస్తున్న దృశయం

అగళి, జనవరి 17 ప్రభాతవార్త

మండల పరిధిలోని కరిదాసనపల్లి గ్రామంలో ఆంజినేయస్వామి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. రావుడి ఆంజినేయస్వామిగా ఆ ప్రాంతంలో చాలా ప్రసిద్ధికెక్కింది.

ప్రతి యేటా ఈ స్వామి ఉత్సవాన్ని వైభవోపేతంగా జరుపుకుంటారు. స్వామిని వివిధ రూపాలలో రంగులతో, వివిధ పూలతో అలంకరించారు. గ్రామ యువత అంతా ఆంజినేయస్వామిపై పాటలు పాడుతూ నృత్యాలు చేశారు. మహిళలు స్వామికి హారతులు పటి ఊరేగించారు. మహామంగళహారతి, పంచామృతాభిషేకం అనంతరం ఆలయ మండలి వారు భక్తులకు ప్రసాదాన్ని వితరణ చేశారు.

సంపూర్ణ ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం

ఉత్తమ వైద్యసేవలు అందించిన వైద్య సిబ్బందికి పురస్కారాలు అందిస్తున్న కలెక్టర్

శ్రీసత్యసాయిజిల్లా(వైద్యం), జనవరి 17, ప్రభాతవార్త

ప్రతి ఒక్కరికీ సంపూర్ణ ఆరోగ్యం కొరకు మెరుగైన వైద్యసేవలు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారి ఎస్.వి.కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఫ్యామిలీ ఫిజిషియన్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన వైద్యాధికారులు ఉత్తమ సేవలు అందించిన సందర్భంగా జిల్లా కలెక్టర్ వారిని అభినందిస్తూ పురస్కారాలను అందజేసి ఆత్మీయ సత్కారం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఫ్యామిలీ ఫిజిషియన్ కార్యక్రమం అమలుకు సంబంధించి అన్ని చర్యలు చేపట్టి ప్రజాఆరోగ్య భద్రతకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా ఫ్యామిటీ ఫిజిషియన్ కార్యక్రమం ద్వారా గర్భిణీ బాలింతలు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడే రోగులకు వైద్య సేవలు, ఆరోగ్యశ్రీ శస్త్రచికిత్సల రోగులకు, పాఠశాలలు, మరియు అంగన్‌వాడీ కేంద్రాలలో పరీక్షలు నిర్వహించి ఆరోగ్య సేవలు అందిస్తున్నామన్నారు. ఉత్తమ వైద్యసేవలు అందించిన సన్మాన గ్రహీతలు అమడగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు చెందిన డాక్టర్ అపర్ణ, కె.బి.హళ్ళి నుండి డాక్టర్ షేక్ షిఫా, మలకవేముల నుండి డాక్టర్ నాగేంద్ర నాయక్‌లను సన్మానించి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారులు డిసిహెచ్ఎస్ డాక్టర్ తిప్పేంద్రనాయక్ పాల్గొన్నారు.

దివ్యాంగుల హక్కులచట్టం 2016 తెలుగు తర్జుమ పుస్తకాన్ని ఆవిష్కరించిన కలెక్టర్

దివ్యాంగుల హక్కుల చట్టం -2016ను ఆవిష్కరిస్తున్న జిల్లా కలెక్టర్, ఎఎస్‌పి

పుట్టపర్తిరూరల్, జనవరి 17, ప్రభాతవార్త

దివ్యాంగుల హక్కు చట్టం-2016 తెలుగు తర్జుమ పుస్తకాన్ని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్, జిల్లా అదనపు ఎస్‌పి కె.వి.రామకృష్ణప్రసాద్‌లు మగళవారం ఆవిష్కరించారు. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం.డి.రఫీ, ఉద్యోగవిభాగ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, శ్రీసత్యసాయి జిల్లా వికలాంగుల సంఘం అధ్యక్షుడు రామాంజినేయులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఈ నెల 22వ తేదిన సాయి అరామం నందు సమావేశం నిర్వహించనున్నామని, ఈ సమావేశానికి ప్రతి ఒక్క వికలాంగులు హాజరై వారి యొక్క హక్కులను సాధించుకునేందుకు, ఉన్నతంగా బ్రతికేందుకు తోడ్పడాలి భావించి ఈ సమావేశాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమానికి జిల్లా ప్రముఖులు, ప్రభుత్వ అధికారులు హాజరవుతారని, వారి చేతుల మీదుగానే ఈ పుస్తకాన్ని ఆవిష్కరించి తెలుగులో ముద్రించబడిన ప్రతులను జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పోలీస్ స్టేషన్‌లకు పంపిణీ చేయడం జరుగుతుందని వారు తెలియజేశారు.

తప్పిపోయిన బాలుడు పోలీసులకు అప్పగింత

బత్తలపల్లి, జనవరి 17 ప్రభాతవార్త

బాలుడిని ఎస్ఐ అప్పగిస్తున్న రామక్రిష్ణ

మండలకేంద్రమైన బత్తలపల్లిలో తల్లిదండ్రుల నుండి తప్పిపోయిన బాలుడు ఏడుస్తుండగా గమనించిన వారు పోలీస్‌స్టేషన్‌లో అప్పగించారు. వివరాలలోకి వెళితే మంగళవారం సాయంత్రం కదిరి రోడ్డులో ఓ బాలుడు ఒంటరిగా రోడ్డు దాటుతున్న బాలుడిని సంద్ర రామక్రిష్ణ, శ్రీనివాసులులు గమనించారని,బాలుడి వద్దకు వెళ్లి వివరాలు అడిగితే ఏమి చెప్పకపోగా ఏడుస్తుండడంతో సమీపంలో విచారించిన అనంతరం పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ శ్రీహర్షకు అప్పగించారు. బాలుడ్ని కొద్దిసేపు ఆగిన తరువాత బాలుడ్ని వివరాలు అడగగా తన పేరు అఖిల్ అని తన తండ్రిపేరు బాల అని తల్లిపేరు మాత్రం మమ్మి అని స్కూలు రామన్ అని చెబుతున్నాడన్నారు. ప్రస్తుతం బత్తలపల్లి పోలీసుల వద్ద వున్నాడు. అచూకి తెలిసిన వారు స్టేషన్‌కు ఫోన్‌చేయాలన్నారు.

మండలంలో ఇసుక డంప్ ఏర్పాటు

ఇసుక డంపును పరిశీలిస్తున్న హౌసింగ్ డీఈ శంకర్ లాల్

కనగానపల్లి, జనవరి 17 ప్రభాతవార్త

జగనన్న ఇళ్ల నిర్మాణం చేపట్టే లబ్దిదారులకు గతంలో సుదీర్ఘ ప్రాంతాల నుంచి వ్యయ, ప్రయాసాలు పడి ఇసుక తెచ్చుకునేందుకు అనేక ఇబ్బందులు పడేవారు. ఇప్పుడు అలా కాకుండా ప్రభుత్వం మండల కేంద్రంలోనే ఇసుక డంపును ఏర్పాటు చేసి జగన్న హౌసింగ్ లబ్దిదారులకు అందించనున్నట్లు డీఈ శంకర్ లాల్ తెలిపారు. కాగా మండల కేంద్రంలో 2వేల టన్నుల ఇసుక డంపును మంగళవారం హౌసింగ్ డిఈ శంకర్ లాల్ పరిశీలించారు. ఇసుక నాణ్యతగా ఉందని తెలిపారు. హౌసింగ్ లబ్దిదారులకు ఇసుకను పంపిణీ చేసేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను హౌసింగ్ ఏఈ చిరంజీవికి తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ వర్క్ ఇన్స్పెక్టర్ షకీల్ తదితరులు పాల్గొన్నారు.

అప్పల బాధ తాళలేక రైతు ఆత్మహత్య

కొత్తచెరువు, జనవరి 17, ప్రభాతవార్త

దండగల రామచంద్ర (ఫైల్‌ఫోటో)

మండల కేంద్రమైన కొత్తచెరువులోని ఇసుకవంక వీధిలో నివాసముంటున్న దండగల రామచంద్ర (49) అనే రైతు పురుగుల మందు సేవించి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. ఎస్ఐ కె.ఎం.లింగన్న, కుటుంబ సభ్యులు అందించిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. దండగల రామచంద్ర తనకున్న మూడు ఎకరాల భూమితో పాటు మరికొంత భూమిని కౌలుకు తీసుకొని వ్యవసాయం ద్వారా జీవనం సాగిస్తున్నట్లు తెలుస్తున్నది. ఈ క్రమంలో వ్యవసాయానికి గాను దాదాపు రూ.10 లక్షల మేర అప్పులు చేసినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ క్రమంలో అప్పులు బాధ తాళలేక కొత్తచెరువు సమీపంలోని లింగారెడ్డిపల్లికి వెళ్ళే రహదారి ప్రక్కన చింతతోలో మంగళవారం మధ్యాహ్నం పురుగుల మందు సేవించి కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి తాను చనిపోతున్నట్లు సమాచారం అందించాడన్నారు. దీంతో వారు సంఘటనా స్థలానికి చేరుకొని ఆయనను హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, వారు ప్రథమచికిత్సలు అందించి అనంతపురం తీసుకెళ్ళాల్సిందిగా సూచిండంతో అనంతపురం తీసుకెళుతండగా మార్గ మధ్యమంలో మృతి చెందినట్లు బంధువులు తెలియజేశారు. మృతుడి భార్య దండగల సరళ కొత్తచెరువు మండల ఉపాధ్యక్షురాలిగా ఉండగా, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఈ విషయమై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కె.ఎం.లింగన్న తెలిపారు.

దేవరలో పాల్గొన్న ఎమ్మెల్యే వైవిఆర్

దేవరకు ఎమ్మెల్యే వైవిఆర్ హాజరైన దృశ్యం

గుత్తి, జనవరి 17 ప్రభాతవార్త

గుత్తి పట్టణంలోని జంగాలకాలనీలో మంగళవారం నిర్వహించిన శ్రీసుంకులమ్మ దేవర మహోత్సవానికి ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి, వైకాపా గుత్తి ఇన్‌చార్జ్ శ్రీనివాసరెడ్డిలు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు గావించారు. అదేవిధంగా టమోట మార్కెట్ హమాలి యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన దేవర ఉత్సవంతో పాటు అనగానదొడ్డి గ్రామంలో నిర్వహించిన దేవర మహోత్సవాన్ని వారు హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో పెద్దఎత్తున వైకాపా నాయకులు, ప్రజలు హాజరయ్యారు.

ఇన్‌చార్జ్ కమీషనర్‌గా బాధ్యతలు స్వీకరణ

నూతన కమీషనర్‌ను అభినందిస్తున్న దృశ్యం

గుత్తి, జనవరి 17 ప్రభాతవార్త

గుత్తి మున్సిపాలిటీ ఇన్‌చార్జ్ కమీషనర్‌గా శరత్‌చంద్ర మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. స్థానికంగా పనిచేస్తున్న లక్ష్మీదేవిని బదిలీ చేయడంతో ఎఫ్ఎసి కమీషనర్‌గా ఆయనను నియమిస్తూ ఉత్వర్వులు జారీ చేశారు. ఇన్‌చార్జ్ కమీషనర్‌గా బాధ్యతలు చేపట్టిన శరత్‌చంద్రను మున్సిపల్ డిఇ ఇంతియాజ్‌ఆలి, బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్ ఇమాంహుసేన్, సతీష్, రామాంజినేయులు, తదితరులు అభినందనలు తెలిపి సత్కరించారు.

ఈనెల 21న ఉచిత గుండె వైద్య శిబిరం

ఎంపిపి చంద్రశేఖర్

రొద్దం, జనవరి 17 ప్రభాతవార్త

ఈనెల 21న రొద్దం మండల కేంద్రంలోని ఎంపిపి స్కూల్ నందు ఉచిత గుండె వైద్య శిబిరం ఎంపిపి చంద్రశేఖర్ , సర్పంచ్ రూప ల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గుండె నొప్పి, ఆయాసం, కళ్లు తిరగడం, గుండెలో మంట చాతి లో బరువుగా ఉండటం నిద్రలో ఆయాసం కలిగి లేచి కూర్చోవటం, మటలు పట్టడం ఇలా ఇబ్బందులతో బాధపడుతున్న వారందరూ ఉచిత వైద్య శిబిరానికి వచ్చి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే శంకర్‌నారాయణ ముఖ్య అతిథులుగా విచ్చేస్తున్నట్లు తెలిపారు. కావునా మండల వ్యాప్తంగా ఉన్న ప్రజలు, గుండెకు సంబంధించి బాధపడుతున్న వారందరూ వచ్చి వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. వచ్చే వారు మాస్క్ ధరించుకుని రావాలని.. వివరాలకు సెల్ నెం: 9704729723 లకు సంప్రదించాలన్నారు.

శ్రీ మారమ్మ దేవి వేడుకలు

బెలుగుప్ప, జనవరి 17 భ్రాతవార్త

బెలుగుప్ప మండల పరిధిలోని రమనేపల్లి గ్రామంలో 17, 18 రెండు రోజులు శ్రీ మారమ్మదేవి వేడుకలు నిర్వహిస్తామని గ్రామ సర్పంచు రమేష్, గ్రామ పెద్దలు నిర్వహిస్తామని ఈ రోజు అమ్మవారికి పూజలు, ప్రత్యేక అభిషేకాలు, వచ్చిన భక్తాదులు మొక్కులు తీర్చుకున్నారు. వారికి తీర్థప్రసాదాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచు రమేష్ మాట్లాడుతూ.. శ్రీమారెమ్మదేవి 12 సంవత్సరాలకోసారి ఊరి దేవ

03ATP17_03ATP17.qxd 17-01-2023 PM 11:18 Page 1

జగనన్న ఇళ్లు, టిడ్కో ఇళ్ల లబ్దిదారులతో సిపిఐ సంతకాల సేకరణ

అనంతపురం, జనవరి 17 ప్రభాతవార్త బ్యూరో

జగనన్న ఇళ్లు, టిడ్కో ఇళ్ల లబ్దిదారులతో సిపిఐ నాయకులు మంగళవారం సంతకాల సేకరణ చేశారు. ఆ పార్టీ నగర సమితి ఆధ్వర్యంలోజిల్లా కేంద్రంలోని 9, 10వ డివిజన్లలో జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లాకార్యదర్శి జాఫర్, నగర కార్యదర్శి శ్రీరాములుముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ నేపథ్యంలో ఆయా డివిజన్ల పరిధజలోని రాణినగర్, రాజమ్మ కాలనీ, వినాయక్ నగర్ తదితర ప్రాంతాల్లో వదంల మంది టిడ్కో ఇళ్లు జగనన్న ఇళ్ల లబ్దిదారులతో కలిసి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జాఫర్ మాటాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అర్బన్ నియోజకవర్గంలో సుమారు 30 వేల మందికి జగనన్న ఇళ్లు మంజూరు చేసిందేగాని ఇప్పటి వరకు కనీసం మూడు వందల ఇళ్లు కూడా పూర్తి చేయలేక పోయారని విమర్శించారు. జగనన్న ఇళ్లకు కేంద్రం ఒక లక్ష 50వేలు ఇస్తోందని రాష్ట్ర ప్రభుత్వం కేవలం 30 వేల రూపాయలు కలిపి మొత్తంగా ఒక లక్ష ఎనబై వేల రూపాయలు ఇస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు లింగ మయ్య, రమణ, రాజేష్ గౌడ్, నగర సహాయ కార్యదర్శి అలిపిరా, కార్యవర్గ సభ్యులు, నాయకులు ఎల్లుట్ల నారాయణ స్వామి, మున్నా, చాంద్‌బాషా, సుందర్‌రాజు, రఫి, రాజు, నాయకులు మోహన్, యశోదమ్మ, ఫరీద తదితరులు పాల్గొన్నారు.

లబ్దిదారుల నుంచి సంతకాలను సేకరిస్తున్న సిపిఐ నేతలు

ఏఆర్ పోలీస్ సిబ్బందికి రెండు వారాల మొబలైజేషన్

అనంతపురం క్రైం, జనవరి 17 ప్రభాతవార్త

జిల్లాఎస్పీ డాక్టర్ పక్కీరప్ప కాగినెల్లి ఆదేశాల మేరకు ఏఆర్ పోలీస్ సిబ్బందికి రెండు వారాల మొబలైజేషన్ మంగళవారం స్థానిక పోలీస్ పెరేడ్ మైదానంలో ప్రారంభించారు. అనంతరం స్థానిక పోలీస్ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ ఇ.నాగేంద్రుడు, ఎ.హను మంతులు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. ఏఆర్ సిబ్బం దికి ప్రతి యేటా మొబలైజేషన్ కార్యక్రమం నిర్వహించి విధుల్లో నైపుణ్యం, ఫిజికల్ ఫిట్ నెస్‌ను మెరుగు పరచడం ఆనవాయితీగా వస్తోం దన్నారు. అంతేకాకుం డా ఉద్యోగంలో చేరే ముందు శిక్షణలోనేర్చుకున్న తర్ఫీదు అంశాలను మరోసారి గుర్తు చేసుకుంటూ మరింత సమర్ధవంతంగా తీర్చి దిద్దుకునేందుకు ఈ కార్యక్రమాలు ఉపయోగపడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పీ శ్రీనివాసులు, ఆర్ఐ శివరాముడు, పలువురు ఆర్ఎస్ఐలు, ఎఆర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో ఏఆర్ పోలీస్ సిబ్బంది

అనంతపురం ఇన్‌చార్జ్ డిఈఓ బాధ్యతలు స్వీకరణ
- శుభాకాంక్షలు తెలియజేసిన ఉద్యోగులు, టీచర్లు

అనంతపురం న్యూటౌన్, జనవరి 17 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా ఇన్‌చార్జ్ జిల్లా విద్యాశాఖ అధికారిగా ఎస్.కృష్ణయ్య మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ రెగ్యులర్ డీఈఓగా పని చేస్తున్న కె.శామ్యూల్ రెండు నెలల క్రితం రాష్ట్ర విద్యా శాఖ కార్యాలయానికి బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో కడప ఆర్జెడిగా పనిచేస్తున్న యం.వెంకటకృష్ణారెడ్డికి ఇన్‌చార్జ్ డిఇఓగా బాధ్యతలు అప్పగించారు. ఈయన కూడా మోడల్ స్కూల్స్ రాష్ట్ర జాయింట్ డైరెక్టర్‌గా ఐదు రోజుల క్రితమే బదిలీ అయ్యారు. దీంతో అనంతపురం జిల్లా విద్యాశాఖకార్యాలయంలో అసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న ఎస్.కృష్ణయ్యను ఇన్‌చార్జ్ డిఈఓగా నియమిస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ సందర్భంగా ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కార్యాలయం పర్యవేక్షకులు శ్రీనాథ్, ఆదినారాయణ, సరళ, ఉద్యోగులు, ఏఎస్ఓ ఓబుల్‌రెడ్డి, ఏపిఓ నాగరాజు, డిసిఇబి సెక్రెటరీ లోకేశ్వర్‌రెడ్డి, పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు టీచర్లు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చంలు అందజేసి శుభాకాంక్షలు తెలియ జేశారు.

ఇన్‌చార్జ్ డీఈఓ కృష్ణయ్యకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న కార్యాలయం ఉద్యోగులు

అక్రమ సర్దుబాట్లను రద్దు చేయండి
- రాష్ట్ర ముఖ్య సలహాదారులుగా గాండ్లపర్తి శివానందరెడ్డిని కోరిన పోర్టో నేతలు

అనంతపురం న్యూటౌన్, జనవరి 17 ప్రభాతవార్త

జిల్లాలో జరిగిన ఉపాధ్యాయ అక్రమ సర్దుబాట్లను రద్దు చేయాలని పోర్టో రాష్ట్ర చైర్మన్ కరణం హరికృష్ణ, రాష్ట్ర ముఖ్య సలహాదారులుగా గాండ్లపర్తి శివానందరెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారిని కోరారు. జిల్లా విద్యా శాఖ అధికారి కార్యాలయం ముంగిట ఆకస్మిక బైఠాయింపు నిర్వహించారు. ఉపాధ్యాయ సర్దుబాట్లలో ఒక్కొ చోట ఒక్క విధానం అవలంబించారని సోదాహరించారు. ఒక్కొ మండలంలో ఒక్కొ రకంగా, ఒక్కొ డివిజన్‌లో ఒక్కొ రకంగా పారదర్శకత లేని విధంగా జరగడంతో గందరగోళం నెలకొన్నదని, సీనియర్ ఉపాధ్యాయులు నష్టపోయారని సీనియర్ టీచర్లు ఆవేదన చెందుతున్నారన్నారు. కావున ప్రస్తుం జరిగిన సర్దుబాట్లన్నీ రద్దు చేసి, నిబంధనల మేరకు పారదర్శకతతో కూడిన సద్దుబాటు జరపాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర చైర్మన్ కరణం హరికృష్ణ, గాండ్లపర్తి శివానందరెడ్డిలు పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న పోర్టో నేతలు

నేడు కందికుంట ఆధ్వర్యంలోమెగా రక్తదాన శిభిరం

కదిరి, జనవరి 17 ప్రభాతవార్త

.టిడిపి వ్యవస్థాపకులు, మాజీ మంత్రి నందమూరి తారక రామారావు జయంతి ఉత్సవాలలో భాగంగా అలాగే 27వ వర్ధంతి సందర్భంగా నేడు (బుధవారం) మెగా వైద్య శిభిరాన్ని నిర్వహిస్తున్నట్లు మాజీ ఎమ్మెల్యే, టిడిపి కదిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కందికుంట వెంకట ప్రసాద్ ఓ ప్రకటనలో తెలియజేశారు. ఇందులో భాగంగా కదిరి మున్సిపాలిటీ కార్యాలయం వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఉదయం 8 గంటలకు వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. అనంతరం పేరు బజారులోని ఆర్య వైశ్య కళ్యాణ మండపంలో మెగా రక్తదాన శిభిరాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. కావున ఈ కార్యక్రమంలో టిడిపి శ్రేణులు, ప్రజలు పాల్గొనాలని కందికుంట పిలుపునిచ్చారు.

గంగమ్మతల్లికి ప్రత్యేకపూజలు

పుట్లూరు, జనవరి 17 ప్రభాతవార్త

పుట్లూరు మండలంలో శ్రీగంగమ్మతల్లి ఆలయంలో అమ్మవారికి మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేకువ జాము నుండే గ్రామంలో వెలసిన గ్రామదేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు పెద్దఎత్తున బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. గంగమ్మతల్లిని దర్శించుకునేందుకు పెద్దఎత్తున భక్తులు పోటెత్తారు.

గంగమ్మ తల్లికి పూజలు నిర్వహించిన దృశ్యం

అశ్వత్థంలో ఏర్పాట్లు పరిశీలించిన సిఐ

పెద్దవడుగూరు, జనవరి 17 ప్రభాతవార్త

మండలంలోని చిన్నవడుగూరులో వున్న పవిత్ర పుణ్య క్షేత్రం శ్రీఅశ్వత్థ నారాయణస్వామి బ్రహ్మోత్సవాలల్లో భాగంగా మంగళవారం సిఐ రామకృష్ణ, ఎస్ఐ ఖాజాహుసేన్ ఆలయం వద్ద ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు వాహనాల పార్కింగ్ స్థలాలు, క్యూలైన్ల ఏర్పాటు, తదితర వాటిపై ఆలయ కమిటీచైర్మన్ శ్రీనివాసరెడ్డితో చర్చించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్న సిఐ, ఎస్ఐలు

ఘనంగా శ్రీ అంకాలమ్మ శ్రీ కుంటెమ్మ జాతర

రాతిదూలపు పోటీలను ప్రారంభిస్తున్న పామిడి వీరాంజనేయులు

జ్ఞాపికను అందుకుంటున్న పెమ్మక చెన్నకేశవరెడ్డి

పామిడి, జనవరి 17 ప్రభాతవార్త

పట్టణ శివారుప్రాంతం కొండూరు రోడ్డులో వెలసిన శ్రీ అంకాలమ్మ శ్రీ కుంటెమ్మ అమ్మ వార్ల 15వ జాతర మంగళవారం ఘనంగా ప్రారంభమైంది. భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేపట్టి తీర్థప్రసాదాలను స్వీకరిస్తూ అమ్మవార్ల కృపకు పాత్రు లయ్యారు. జాతరను పురస్కరించుకుని ప్రత్యేక అలంకరణలో దర్శన మిచ్చిన శ్రీ అంకాలమ్మ శ్రీ కుంటెమ్మ అమ్మ వార్లను దర్శించుకునేందుకు వచ్చిన భక్తుల రద్దీతో దేవాలయ ప్రాంతం కిటకిటలాడింది. దేవాలయ కమిటీ సభ్యులు రాతిదూలపు పోటీలను నిర్వహించగా జాతర సందర్భంగా గత కొన్నేళ్ళుగా ఇక్కడ ఆనవాయితీగా జరుగుతున్న రాతి దూలపు పోటీలను ఏడిసిసి బ్యాంకు మాజీ చైర్మెన్, వైసీపీ జిల్లా నేత పామిడి వీరాంజనేయులు, గుత్తి మార్కెట్‌యార్డ్ మాజీ చైర్మెన్ పెమ్మక చెన్నకేశ వరెడ్డిలు ప్రారంభించగా నిర్వాహకులు వారిని సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. ఈకార్యక్రమంలో ఆలయ అర్చకులు నాగన్న, ఆర్యవైశ్య సంఘం జిల్లా కార్యదర్శి కే.నారాయ ణమూర్తి, వైసీపీ నాయకులు వంకరాజు కాల్వ లక్ష్మినారాయణ, మధు సూదన్‌రెడ్డి, పసుల నాగరాజు, బోయ రామాంజనేయులు, యుగంధర్‌రెడ్డి, పి.కొండాపురం సుంకన్న, రసూల్, శ్రీనివాసరెడ్డి, తవిశెల కృష్ణారెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, అనుంపల్లి సూరి, నాగేశ్వర్‌రెడ్డి, సోమశేఖర్, రామ్మోహన్‌రెడ్డి, నరశింహ, నేమళ్ళపల్లి సురేంద్ర, రఫీ, దేవరపల్లి నాగేష్, ఓబయ్య, రామ చంద్ర, ధనుంజయ, బాబా, జి.కొట్టాల పెద్దిరెడ్డి, నాగేశ్వర్‌రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కాటిగానికాల్వలో సర్పంచ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం
గ్రామ ప్రజల ఆరోగ్య రక్షణే మా ముఖ్య లక్ష్యం - కాటిగానికాల్వ గ్రామ సర్పంచ్ శీలక శారద ఆదినారాయణరెడ్డి.

అనంతపురం రూరల్, జనవరి 17ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం కాటిగానికాల్వ గ్రామంలో నివసిం చే ప్రజల ఆరోగ్యాలను రక్షించడ మే మా ముఖ్య లక్ష్యమని గ్రామ సర్పంచ్ శీలక శారద ఆదినా రాయణరెడ్డి తెలిపారు. కాటిగా నికాల్వ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం సవేరా హాస్పిటల్ వారి సహకా రంతో గ్రామసర్పంచ్ శీలక శారద ఆదినారాయణరెడ్డి ఆధ్వ ర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి గ్రామంలోని పేద ప్రజలకు గుండె డాక్టర్లు నాగరాజు,మేనేజర్ శ్రీనివాసులు,ఎక్స్‌క్యూటర్స్ ఆరీఫ్,సతీష్‌లు తన సిబ్బందితో కలసి గుండె జబ్బులతో పాటు వివిధ రకాల సంబందించిన చికిత్సలు చేసి వారికి ఉచితంగా మందులు అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ కాటిగానికాల్వ గ్రామంలో నివసించే ప్రజలఆరో గ్యాలను రక్షించడం కోసం సవేరా హాస్పిటల్ వారి సహకారంతో గ్రామంలో ఉచిత వైద్య శిబిరంను ఏర్పాటు చేసి గ్రామంలో గుండె వ్యాధితో పాటు వివిధ రకాల జబ్బులతో బాధప డుతన్న పేద ప్రజలకు డాక్టర్లు ఉచితంగా వైద్య పరీక్షలు చేసి వారికి మందులు అందజేయడం జరిగిందన్నారు.

ఉచిత వైద్య శిబిరం కార్యక్రమంలో ప్రజలకు చికిత్స చేస్తున్న డాక్టర్లు.

అరుదైన చికిత్స ముక్కులో గడ్డ సమస్యకు ఆరోగ్య శ్రీలో శస్త్ర చికిత్స

అనంతపురం సిటీ, జనవరి 17 ప్రభాతవార్త

అత్యంత అరుదుగా తలెత్తే సమస్యకు కిమ్స్ సవేరాలో తొలి సారిగా శస్త్ర చికిత్సలు నిర్వహించి అందరి మన్ననలు అందుకున్నారు. జిల్లా లోని కంబదూరు మండలం, అందేపల్లికి చెందిన వెంకటేష్ ము క్కులో గడ్డ ఏర్పడి శ్వాస తీసు కనేందుకు సమస్య తలెత్త డంతో కిమ్స్ సవేరా వైద్య లను సంప్రదిం చారు. పరీక్షలు నిర్వహించిన వైద్యులు తీర ప్రాంతాల్లో నీళ్లల్లో ఎక్కువగా ఉండే వారికి వచ్చే ఇన్స్ స్పెక్షన్ రైనో స్పోరిడియోసిస్ అనే ఇన్స్ స్పెక్షన్ వల్ల సమస్య తలెత్తిందని ఇఎన్‌టి సర్జన్ డా.రాఘవేంద్రరెడ్డి గుర్తించి ఎండోస్కోపిక్ విధానంలో శస్త్ర చికిత్స నిర్వహించారు. తొలిసారిగా ఆరోగ్య శ్రీ ద్వారా ఈ ఆపరేషన్‌ను నిర్వహిం చిన ఘనతను కిమ్ సవేరా వైద్యులు నిర్వహించారు. అనంతపురం, కర్నూలు ప్రాంతాల్లో గత 20 ఏళ్లలో ఎక్కడా ఇలాంటి ఆపరేషన్లు నిర్వహించక పోవడం గమనార్హం.ఈ సందర్భంగా డా.రాఘవేంద్రరెడ్డి మాట్లాడుతూ.. తీర ప్రాంతాల్లో ఉన్న వారికి ఈ సమస్య అధికంగా వచ్చే అవకాశం ఉందని, గతంలో బాధితుడు ఆ ప్రాంతంలో నివశించి ఉండవచ్చని పేర్కొన్నారు.

అరుదైన ఆపరేషన్ నిర్వహిస్తున్న కిమ్స్ సవేరా వైద్యులు

నేటి నుంచి రోడ్డు భద్రతా వారోత్సవాలు
- కదిరి ఎంవిఐ వరప్రసాద్

కదిరి, జనవరి 17 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు సత్యసాయి జిల్లా రవాణా శాఖ అధికారి కరుణాసాగర్‌రెడ్డి ఆదేశాలనుసారం నేటి నుంచి ఈ నెల 24వ తేది వరకు రోడ్డు భద్రతా వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు కదిరి మోటారు వాహనాల తనిఖీ అధికారి వరప్రసాద్ తెలిపారు. ఈ వారోత్సవాలలో వాహన చోదకులకు హెల్మెట్ ధారణ, మితిమీరిన వేగంతో వెళ్లే అంశాలతో మద్యం సేవించి వాహనాలు నడపరాదన్న నిబంధనలు, ట్రాఫిక్ నియమ నిబంధనల మేరకు వాహనాలు నడుపుట, లైసెన్సు లేకుండా వాహనాలు నడప రాదని, 18 సంవత్సరాలలోపు పిల్లలకు ఎట్టిపరిస్థితుల్లోనూ వాహనాలు తల్లిదండ్రులు చేతికి ఇవ్వకుండా సూచనలు, సలహాలు అందించడానికి ఈ వారోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ భద్రతా వారోత్సవాలలో భాగంగా ప్రతిరోజు ఒక మండలంలో మోటారు వాహనాల తనిఖీ అధికారులు, పోలీసు అధికారులు సంయుక్తంగా నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పిస్తామన్నారు. దీంతోపాటు 19న కదిరి పట్టణంలో వాహనాల ర్యాలీ నిర్వహించి ప్రజలకు చైతన్యం కలిగించేందుకు సిద్ధం చేశామన్నారు. కావున ఈ భద్రతా వారోత్సవాలను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

విద్యుత్ వినియోగ దారుల సదస్సు

కదిరి, జనవరి 17 ప్రభాతవార్త

సత్యసాయి జిల్లా కదిరి డివిజన్ పరిధిలోని కదిరి, పుట్టపర్తి, పెనుకొండ శాసనసభ నియోజకవర్గాల్లోని విద్యుత్ వినియోగ దారులకు ఈ నెల 19, 21 వరకు మూడు రోజుల పాటు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4:30 గంటల వరకు అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ మోజెస్ ఒక ప్రకటనలో తెలిపారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఏపి దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ వార్షిక ఆదాయ అవసరాలు, రిటైల్ ధరలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కదిరి ఎగ్జిక్యూటివ్ ఇంజినీరింగ్ ఆపరేషన్ వారి కార్యాలయంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఏపి విద్యుత్ నియంత్రణ మండలి ఆధ్వర్యంలో బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం చేయడం జరిగిందన్నారు. కావున కదిరి డివిజన్ పరిధిలోగల విద్యుత్ వినియోగ దారులు వీడియో కాన్ఫరెన్స్‌లో తమ టారీఫ్ పెంపుదలపై అభ్యంతరాలను, ఆక్షేపణలను తెలియజేయాలని మోజస్ తెలిపారు. కావున ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

ఆధార్ క్యాంపులను సద్వినియోగం చేసుకోండి
- ఎంపిడిఓ సుధామణి

కదిరి, జనవరి 17 ప్రభాతవార్త

కదిరి మండల పరిధిలోని ఆయా పంచాయితీ సచివాలయాల పరిధిలో 19 నుంచి 24వ తేది వరకు ఆధార్ ఎన్‌రోల్‌మెంట్ కార్యక్రమాన్ని నిర్వహి స్తున్నట్లు ఎంపిడిఓ సుధామణి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 19న కుమ్మరవాండ్లపల్లి, 20న పట్నం, 21న కాలసముద్రం, 23న ఎర్రదొడ్డి, 24న మటుకుపల్లి, కోడేపల్లి సచివాలయాల్లో ఆధార్ ఎన్‌రోల్‌మెంట్ క్యాంపు లను నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. కావున ఈ ఆధార్ అప్‌డేట్ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

ఎంపిడిఓ సుధామణి

టీచర్ల సర్దుబాటును ప్రక్రియను వెంటనే నిలిపివేయాలి

అనంతపురం న్యూటౌన్, జనవరి 17 ప్రభాతవార్త

ఉమ్మడి అనంతపురం జిల్లాలో ప్రస్తుతం జరుగుతున్న టీచర్ల సర్దుబాటు ప్రక్రియను వెంటనే రద్దు చేయాలని ఫ్యాప్టో జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం డీఈవో ఆఫీస్ సూపరింటెండెంట్ శ్రీనాథ్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా చైర్మెన్ సిరాజుద్దీన్, జిల్లా ప్రధాన కార్యదర్శి లింగమూర్తి మాట్లాడుతూ...సర్దుబాటు కన్వర్షన్ అభ్యర్థులకు జిల్లా స్థాయిలో అన్ని ఖాళీలను చూపించి కౌన్సిలింగ్ ద్వారా కేటాయించాలన్నారు. తర్వాత మిగిలిన స్థానాలను తాత్కాలికంగా పదోన్నతులు పొందిన అభ్యర్థులకు జిల్లా స్థాయిలో కౌన్సిలింగ్ నిర్వహించి స్థానాలను కేటాయించా లన్నారు. అలా కాకుండా ఉమ్మడి అనంతపురం జిల్లాలో తాత్కాలిక పదోన్న తులు పొందిన అభ్యర్థులకు జిల్లా స్థాయిలో కౌన్సిలింగ్ నిర్వహించడం వలన సర్దుబాటు, కన్వర్షన్ పొందిన టీచర్లు సుదూర ప్రాంతాలకు వెళ్ళడం వలన తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. ఇటీవల కర్నూల్, అన్నమయ్య జిల్లాల్లో సర్‌ప్లస్, కన్వర్షన్ టీచర్లకు జిల్లా స్థాయిలో కౌన్సిలింగ్ నిర్వహించి స్థానాలను కేటాయించారన్నారు. కావున ఈ సర్దుబాటు ప్రక్రియను వెంటనే నిలిపివేసి సీనియర్, సర్‌ప్లస్ తాత్కాలిక పదోన్నతి పొందిన టీచర్లకు ఈ క్రమంలో జిల్లా స్థాయిలో కౌన్సిలింగ్ నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫ్యాప్టో నాయకులు రమణారెడ్డి, గోవిందరాజులు, జయరామిరెడ్డి, నరసింహులు, శివ శంకర్‌రెడ్డి, పెద్దన్న తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో బాధపడుతున్న టిడిపి కార్యకర్తకు అండగా ఆలం

నార్పల రూరల్, జనవరి 17 ప్రభాతవార్త

మండలంలోని కేశేపల్లి గ్రామంలో అనారోగ్యంతో బాధప డుతున్న టిడిపి కార్యకర్తకు 10 వేల రూపాయల ఆర్థిక సాయాన్ని రాష్ట్ర కార్యదర్శి, శింగనమల నియోజకవర్గం ద్విసభ్య కమిటీ సభ్యులు ఆలం నరసానాయుడు మంగళవారం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో టిడిపి పార్టీని నమ్ముకున్న ప్రతి కుటుంబానికి అండగా వుంటామన్నారు. ఎటువంటి క్లిష్ట పరిస్థితులు ఎదురైనా టిడిపి కటుంబానికి నా వంతు సహాయం చేస్తానని హామి ఇచ్చారు. బలహీనవర్గాల ప్రజల పరిస్థితులను కనుక్కుంటూ వారి అభివృద్ధికి కృషి చేస్తామని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షులు బండి చంద్రమోహన్, అశోక్, హరి, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందచేస్తున్న ఆలం నరసానాయుడు

ఘనంగా కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి జన్మదిన వేడుకలు

తాడిపత్రిఅర్బన్, జనవరి 17 ప్రభాతవార్త

ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తనయుడు కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి జన్మదిన వేడుకలను పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా పట్టణంలోని ప్రభుత్వాసుపత్రిలోని రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గంగలకుంట కేశవరెడ్డి మిత్రబృందం, మడ్డిపల్లి వేణుగోపాల్‌రెడ్డి, వీరాపురం భాస్కర్, అంబేద్కర్‌నగర్ వేణు, పల్లె వినోద్‌రెడ్డి, పెద్దపొలమడ మోహన్‌రెడ్డి, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆసుపత్రిలో పండ్లు, బ్రెడ్లు అందచేస్తున్న దృశ్యం

శిశువును వదిలేసి వెళ్లిన గుర్తుతెలియని వ్యక్తులు

తాడిపత్రిఅర్బన్, జనవరి 17 ప్రభాతవార్త

పట్టణ సమీపంలోని శివశంకర్ స్కూల్ సమీపంలో అప్పుడే పుట్టిన ఆడ శిశువును గుర్తుతెలియని వ్యక్తులు అక్కడే వదిలేసి వెళ్లారు. స్థానికులు గమ నించి 100కు సమాచార ం అందించారు. దీంతో రూరల్ అప్‌గ్రేడ్ ఎస్ఐ మహమ్మద్‌గౌస్, కానిస్టేబుళ్లు, సచివాలయం ఎఎన్ఎం, మహిళా కానిస్టేబుల్ అక్కడికి చేరుకుని కొన ఊపిరితో వున్న శిశువును తాడిపత్రి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వైద్యులు పరీక్షలు నిర్వహించి శిశువు మృతి చెందినట్లు తెలిపారు.

వదిలివెళ్లిన శిశువు

బీజేపీ అవినీతిపై బహిరంగ చర్చకు కాంగ్రెస్ ఆహ్వానం
- హొస్పేట ప్రజాధ్వని కార్యక్రమంలో కేపీసీసీ అధ్యక్షుడు డి.కె.శివకుమార్ సవాల్

బళ్లారి, జనవరి17, ప్రభాతవార్త ; రాష్ట్రంలో జరుగుతున్న అవినీతిపై బహిరంగ చర్చకు బీజేపీ ప్రభుత్వం రావాలని కేపీసీసీ అధ్యక్షుడు డి.కె.శివకుమార్ సవాల్ విసిరారు. విజయనగర జిల్లా హొస్పేట జిల్లా స్టేడియంలో కాంగ్రెస్ ప్రజాధ్వని కార్యక్రమం మంగళవారం జరగగా, మాట్లాడిన ఆయన ప్రతి ఇంటికి వెలుగు, ప్రతి గృహిణికి కుటుంబ నిర్వహణకు రూ.2 వేలు చొప్పున నగదు తమ కాంగ్రెస్ ప్రజలకు ప్రకటించిందని పేర్కొన్నారు. ఇప్పటివరకు కాంగ్రెస్ అందించిన అన్ని సౌలభ్యాలు, యోజనలు నిర్మూలించి, నిరుపేదల బతుకు వీధిపాలయ్యేలా బీజేపీ చేసిందని ఆరోపించారు. తమ అవినీతి గురించి ఇప్పుడు మాట్లాడుతున్న మీరు ఇన్నిరోజులు మౌనం ఎందుకు వహించారని ప్రశ్నించిన ఆయన, దమ్ముంటే బహిరంగ చర్చకు రండి చూద్దాం అని పునరుద్ఘాటించారు. రాష్ట్రంలో ఉత్తమపాలన అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొట్టిన బీజేపీ నాయకులు రాష్ట్ర ప్రజలకు చేసిందేమిలేదని హొస్పేట ఎమ్మెల్యే ఆనంద్‌సింగ్ కాంగ్రెస్‌ను వీడి శాసనసభ్యత్వానికి రాజీనామా చేసి బీజేపీ నుంచి తిరిగి ఎమ్మెల్యేగా గెలిచి, చేసిందేమిలేదని, ఇప్పుడు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తున్నదన్న బెంగతో దిగాలు పడిపోయారని, హొస్పేట ప్రజలు ఈసారి ఆనంద్‌సింగ్‌ను వచ్చే విధానసభ ఎన్నికల్లో ఓడించాలని పిలుపునిచ్చారు. ప్రజాధ్వని యాత్ర ద్వారా ప్రజల్లో బీజేపీ అవినీతిని ఎండగట్టడం జరుగుతుందని, బీజేపీ పార్టీకి, బీజేపీ అభ్యర్థులకు తగిన గుణపాఠం ప్రజలు చెప్పేలా కాంగ్రెస్ చైతన్యవంతం చేస్తుందన్నారు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు హెచ్.కె.పాటిల్ మాట్లాడుతూ బీజేపీని పారద్రోలేందుకు కళ్యాణ కర్ణాటక ప్రాంతంలో 41 నియోజకవర్గాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు గెలిచేలా కాంగ్రెస్ నాయకులు శ్రమించాలని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు హెచ్చు స్థానాల్లో కాంగ్రెస్ సభ్యులు గెలిపించి కానుకగా అందించాలన్నారు. మాజీ ఎంపీ వి.ఎస్.ఉగ్రప్ప మాట్లాడుతూ రాష్ట్రంలోని బీజేపీ ప్రభుత్వం 40 శాతం కమిషన్ లంచంగా స్వీకరించే ప్రభుత్వంగా ముద్ర పడిందని, దీనిపై న్యాయ తనిఖీ జరపాలని డిమాండ్ చేశారు. ప్రజల మనోభావాలతో బీజేపీ ఆటలాడుతుందని తెలిపిన ఆయన, అనేక అభివృద్ధి పనుల్లో టెండర్‌లు పొందిన కాంట్రాక్టర్‌ల నుంచి 40 శాతం డబ్బును లంచంగా పొందుతుండడం సిగ్గుచేటని ఆరోపించారు. ముఖ్యమంత్రి పదవి కూడా రూ.2 వేల కోట్లకు అమ్ముడుపోయిందని బీజేపీకి చెందిన ప్రజాప్రతినిధులే చెప్పడం రా

04ATP17_04ATP17.qxd 17-01-2023 PM 10:42 Page 1

ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు
- ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, సర్పంచ్ సుగాలి పద్మావతి ఆదినారాయణ నాయక్

అనంతపురం రూరల్,జనవరి 17 ప్రభాతవార్త:
అనంత రూరల్ మండలం రుద్రంపేట పంచాయితీలోని వివిధ కాలనీలో నివాసించే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు చేపట్టాడడం జరుగుతుందని అనంత అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకట రామిరెడ్డి,గ్రామ సర్పంచ్ సుగాలి పద్మావతి ఆదినారాయణ నాయక్ తెలిపారు.మంగళవారం రుద్రంపేట పంచా యితీలో గ్రామ సర్పంచ్ సుగాలి పద్మావతి ఆదినారాయణ నాయక్,స్థానిక ఎంపిటిసిలు,నాయకులు, అధికారులతో కలసి ఎమ్మెల్యే అనంత పర్యటించి వర్షం వలన దెబ్బతిన్న బ్రిడ్జిలు,కల్వర్టులు,రోడ్లు,డైనేజీ కాలువలను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరదల సమయంలో పంచాయి తీలోని విశ్వ శాంతినగర్,మోటరోఉదయ్ కాలనీలోని బ్రిడ్జిలు,కల్వర్టులు,రోడ్లు,డైనేజీ కాలువలన దెబ్బతినడడం జరిగాయని దెబ్బతిన్న వాటికి మరమత్తులు చేపట్టి కాలనీ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకుంటామన్నారు.అదే విధంగా దెబ్బతిన్న వాటికి నిర్మాణ పనులు చేట్టడడానికి రెండు రోజుల్లో ఎస్టిమేట్స్ సిద్ధం చేయాలని ఆధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. అధికారులు వీటికి సంబంధించిన ఎస్టిమేట్స్ సిద్ధం చేస్తే త్వరలోనే పనులు ప్రారం భిస్తామని కాలనీ ప్రజలకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్ర మంలో కార్యదర్శి నరసింహ రెడ్డి, పంచాయితీ లోని ఎంపిటిసిలు, వార్డు సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

దెబ్బతిన్న బ్రిడ్జిలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే అనంత

టీడీపీ పార్టీ చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించండి
- తేదేపా జిల్లా అధ్యక్షులు పార్థసారధి

సమావేశంలో మాట్లాడుతున్న తేదేపా జిల్లా అధ్యక్షులు పార్థసారధి

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

తేదేపా పార్టీ కార్యాలయంలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు

మడకశిర టౌన్, జనవరి 17 ప్రభాతవార్త
రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ హయాంలో పట్టణాలు గ్రామాలలో జరిగిన అభివృద్ధి గురించి ప్రజలకు వివరించి పార్టీ పటిష్టతకు కృషి చేయాలని సత్యసాయి జిల్లా తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు బికె.పార్థసారధి నాయకులకు కార్యకర్తలకు కోరారు. మంగళవారం మడకశిర పట్టణంలోని యాదవ కళ్యాణమండపంలో రియల్ టైం స్ట్రాటజీ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి అధ్యక్షత వహించారు. సత్యసాయి జిల్లా అధ్యక్షుడు బికె.పార్థసారధి మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు అధికారంలో ఉన్నప్పుడు అన్ని రంగాలలోనూ అభివృద్ధిపరిచి గ్రామ, పట్టణాలకు రూపురేఖలు మార్చారని పేర్కొన్నారు. ప్రస్తుత వైఎస్ఆర్ సిపి అధికారం చేపట్టిన తర్వాత అభివృద్ధి అనేది ఎక్కడ కనిపించడం లేదని విమర్శించారు. ఈ ప్రభుత్వం పరిపాలనలో ఏదైనా ప్రశ్నిస్తే వారిపై కక్ష సాధింపులు చేయడం, తప్పుడు కేసులు బనాయించడం వంటివి చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు. తెలుగుదేశం హయాంలో అన్ని వర్గాలకు చేదోడు వాదోడుగా ఉండి పరిపాలన చేసిందన్నారు. కావున ప్రజల సైతం ప్రస్తుత ప్రభుత్వ పరిపాలన గమనించాలని రానున్న ఎన్నికల్లో మళ్లీ చంద్రబాబుని ముఖ్యమంత్రి చేసే బాధ్యత కూడా ప్రజలపైనే ఉందన్నారు. తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆర్‌టిఎస్ కార్యక్రమంను మడకశిర పట్టణం యాదవ కళ్యాణ మండపంలో ఆర్‌టిఎస్ రియల్ టైం స్ట్రాటజీ కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి మడకశిర నియోజకవర్గ పరిశ్రలకులు పులివెందుల పార్థసారధిరెడ్డి, ఆర్‌టిఎస్ ట్రైనర్ కదిరి మనో హర్, రాష్ట్ర కార్దయర్శి అబికా లక్ష్మినారాయణ, పశ్చిమ రాయలసీమ పట్ట భద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి, టిడిపి అధికార ప్రతినిధి రొద్దం నరసింహులు, మహిళా కార్యదర్శి సుబ్బరత్నమ్మ, హిందూ పురం పార్లమెంట్ ఐటిడిపి అధ్యక్షులు రామాంజినేయులు, పాల్గొని పార్టీ గెలుపుకోసం దిశా నిర్దేశం చేశారు. త్వరలో జరగనున్న పట్టభద్రుల ఎన్నికల్లో కూడా తెలుగుదేశం అభ్యర్థి గెలుపుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీగల్‌సెల్ ప్రధాన కార్యదర్శి, జిల్లా మైనార్టీ నాయకులు, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు, నియోజకవర్గంలోని ఐదు మండలాల కన్వీనర్లు, పట్టణ అధ్యక్షులు, అగళి జడ్పిటిసి ఉమేష్, మాజీ జడ్పిటిసిలు, మాజీ ఎంపిపిలు, మాజీ మున్సిపల్ చైర్మన్లు, మాజీ వైస్ చైర్మన్లు, జిల్లా అధ్యక్షులు, తెలుగుదేశం పార్టీ కన్వీనర్లు, ప్రధాన కార్యదర్శిలు, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు, యూనిట్ ఇన్‌చార్జ్‌లు, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, సర్పం చులు మాజీ సర్పంచులు, మాజీ కోఆప్షన్ సభ్యులు మాజీ ఎంపిటిసిలు, బూత్ కన్వీనర్లు, వార్డు అధ్యక్షులు పంచాయితీ అధ్యక్షులు, తాలూకా బిసి సెల్, ఎస్సీ సెల్ మైనార్టీ సెల్, టిఎన్‌టియుసి డాక్టర్ సెల్ అనుబంధ సంఘాల నాయకులు, మాజీ అధ్యక్షులు తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాళ్లగట్టమ్మ జాతరలో మంత్రి ఉషాశ్రీ చరణ్

శెట్టూరు, జనవరి 17 ప్రభాతవార్త
శెట్టూరు మండలం కేంద్రంలో వెలిసినటువంటి కాళ్లగట్టమ్మ జాతర సందర్భంగా మంగళవారం రాష్ట్ర శిశు సంక్షేమశాఖ మంత్రి ఉషాశ్రీ చరణ్ పాల్గొన్నారు. ముందుగా మంత్రి అమ్మవారి గుడి దగ్గరకు వెళ్లిప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ వారు గ్రామ ప్రజలు అర్చకులు దేవుని ప్రసాదాలు అందజేసి ఘనంగా మంత్రిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సిపి మాజీ మండల కన్వీనర్ సోమనాథ్‌రెడ్డి, మాజీ సర్పంచు, బొమ్మజీ రమేష్, స్కూల్ కమిటీ చైర్మన్ చటాకుల రామాంజినేయులు, వైస్ ఎంపిపి చెవులకుష్టప్ప, తదితరులు పాల్గొన్నారు.

మంత్రిని సన్మానిస్తున్న నాయకులు

అన్నదానం మహా భాగ్యం
మార్కెట్‌యార్డు చైర్మన్ ఫయాజ్

అనంతపురం సిటీ, జనవరి 17 ప్రభాతవార్త
అన్నదానం మహాభాగ్యమని అనంతపురం మార్కెట్ యార్డు చైర్మన్ ఫయాజ్ పేర్కొన్నారు. నగరంలోని పాతూరు మార్కెట్ కూరగాయల అసోషియేషన్ ఆధ్వర్యంలో గ్యార్మీ వేడుకలను నిర్వహిం చారు. ఈసందర్భంగా పెద్ద ఎత్తున ప్రజలకు అన్నదాన కార్యక్రమాన్ని మార్కెట్‌యార్డు చైర్మన్ ఫయాజ్ చేతులు మీదుగా చేపట్టారు. కార్యక్రమంలో మార్కెట్ నాయకులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

అన్నదానం చేస్తున్న మార్కెట్‌యార్డు చైర్మన్ ఫయాజ్

మా ఇంటికి వచ్చి మా విందులో పాల్గొనండి
- రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

అనంతపురం,
జనవరి 17 ప్రభాతవార్త బ్యూరో
మా స్వగ్రామం తోపుదుర్తి గ్రామంలో 140 సంవత్సరాల తర్వాత బొడ్రాయి ఊరిదేవర కార్యక్రమం గత 40 రోజులుగా జరుగుతోందని కులాలు, మతాలు, పార్టీలకతీతంగా గ్రామస్తులంతా ఏకమై ఈ కార్యక్రరమాన్ని చేపడుతున్నారని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి తెలిపారు. బుధవారం దేవర కార్యక్రమంలో మీరందరూ పాల్గొనాలి, మా ఇంటికి వచ్చి, మా విందులో పాల్గొనాలి, ఇది మా ఇంటి కార్యక్రమంలా కాకుండా మన అందరి కార్యక్రమం, మన అందరి పండుగలా భావించండి, ప్రతి ఒక్కరినీ వ్యక్తిగతంగా పిలవలేకపోతున్నా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పార్టీ పెట్టినప్పటి నుంచి నాతో పాటు వెన్నంటి నడిచిన ఇతర నియోజకవర్గాల్లోని నాయకులు, రాప్తాడు నియోజకవర్గంలోని పార్టీ శ్రేణులు, అభిమానులు, కార్యకర్తలుందరికీ ఇదేనా వ్యక్తిగత ఆహ్వానంగా భావించి తోపుదుర్తి గ్రామానికి తరలి రావాలని కోరుతున్నా, మా కుటుంబమంతా ఏర్పాటు చేసిన విందులో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేస్తున్నానని కోరారు.

ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

ఎంపికైన అసిస్టెంట్ సెక్రోటరియల్స్ జాబితా విడుదల

జె.నారాయణ స్వామి

వై.రవి

యం.చంద్ర మోహన్‌రెడ్డి

హెచ్.తిప్పే స్వామి

అనంతపురం
న్యూటౌన్, జనవరి 17 ప్రభాతవార్త
అనంతపురం జిల్లా సమగ్రశిక్ష అసిస్టెంట్ సెక్రోరియల్స్‌గా ఎంపికైన అభ్యర్థుల జాబితాను మంగళవారం సాయంత్రం ఇన్‌చార్జ్ జిల్లా విద్యాశాఖ అధికారి క్రిష్ణయ్య విడుదల చేశారు. అందులో కూడేరు మండలం గొట్కూరు ఎంపియుపి స్కూల్‌లో గణితం స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న జె.నారాయణస్వామి ఏపీవోగా, బ్రహ్మసముద్రం మండలం కన్నేపల్లి ఎంపియుపి స్కూల్‌లో సోసియల్ స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న వై.రవి అసిస్టెంట్ అలెస్కోగా, ఉరవకొండ మండలం వియసుపురము ఎంపియుపి స్కూల్‌లో ఫిజికల్ సైన్స్ స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న యం. చంద్రమోహన్‌రెడ్డి అసిస్టెంట్ ఏఎంవోగా, కంబదూరు జెడ్పీహెచ్ఎస్‌లో సోషియల్ స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న హెచ్.తిప్పేస్వామి అసిస్టెంట్ సిఎంవోగా ఎంపికైయ్యారు. వీరంతా వెంటనే రిలీవ్ అయి ఎంపికైన పోస్టుల్లో జాయిన్ కావాలని డీఈవో ఉత్తర్వులు జారీ చేశారు.

బాలకృష్ణ సినిమా వీక్షించిన గోనుగుంట్ల సూర్యనారాయణ దంపతులు

అనంతపురం, జనవరి 17 ప్రభాతవార్త బ్యూరో
నందమూరి బాలకృష్ణ నటించిన వీరసింహారెడ్డి విజయవంతంగా ప్రదర్శించబడుతోంది. ఈ సందర్భంగా ధర్మవరం మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ మంగళ వారం కుటుంబ సమేతంగా వెళ్లి ఆ సినిమాను వీక్షించారు.

సినిమాను వీక్షిస్తున్న గోనుగుంట్ల సూర్యనారాయణ కుటుంబ సభ్యులు

పారిశుద్ధ్య పనుల ఆకస్మిక తనిఖీ

పారిశుద్ధ్య పనులను పర్యవేక్షిస్తున్న కమిషనర్

అనంతపురం, జనవరి 17 ప్రభాతవార్త
అనంతపురం నగర పాలక సంస్థ కమిషనర్ కె.భాగ్యలక్ష్మి మంగళవారం పారిశుద్ధ్య పనులను ఉదయం 5 గంటల నుంచే ఆకస్మిక తనిఖీ చేశారు. నగర పాలక సంస్థలో గల మూడు సర్కిల్, గుత్తిరోడ్డులో గల నాలుగవ సర్కిల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో పర్యటించి చెత్త సేకరణ, పారిశుద్ధ్య పనుల నిర్వహణ, సిబ్బంది హాజరు పరిశీలించారు. కమిషనర్ మాట్లాడుతూ.. విధి నిర్వహణలో ఎలాంటి అలసత్వాన్ని ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. మెరుగైన పారిశుద్ధ్య నిర్వ హణ సక్రమంగా నిర్వర్తించేలా ప్రజలు కూడా సహకరించాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు. గత మూడు రోజులుగా వరుసగా సెలవులు ఉండటంతో ఎక్కడైనా అపరిశుభ్రత ఉందేమోనని కమిషనర్ ఆయా ప్రాంతాల్లో పర్యటించారు. ఎక్కడా అపరి శుభ్రత లేకుండా తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత శానిటరీ ఇన్స్పెక్టర్, కార్యదర్శిలకు ఆదేశాలు ఇచ్చారు.

మద్దెల చెరువు ఊరి దేవరలో పాల్గొన్న ఎమ్మెల్యే తోపుదుర్తి

అనంతపురం, జనవరి 17 ప్రభాతవార్త బ్యూరో
కనగానపల్లిమండలం మద్దెల చెరువు గ్రామంలో మంగళ వారం నిర్వహించిన పెద్దమ్మ, పోతలయ్య స్వాముల ఊరిదేవరకార్యక్ర మంలో రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, వైఎస్ ఆర్‌సిపి సీనియర్ నాయకులు తోపు దుర్తి రాజశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు. గ్రామా నికి చెందిన ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి తోపుదుర్తి రాజశేఖర్‌రెడ్డికి గ్రామస్తులు ఘనంగా స్వగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేగ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహింపజేశారు.

పూజలు నిర్వహింపజేస్తున్న తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

సూపర్ 60 జిల్లా స్థాయి పరీక్ష ఫలితాలు విడుదల

అనంతపురం న్యూటౌన్, జనవరి 17 ప్రభాతవార్త
సూపర్ 60 జిల్లా స్థాయి పరీక్ష ఫలితాలను మంగళవారం జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి, ఇన్‌చార్జ్ డీఈవో క్రిష్ణయ్య విడుదల చేశారు. అభయ ఫౌండేషన్, నిస్వార్థ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఉమ్మడి అనంతపురం జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రస్తుతం పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలు ముగిసిన తర్వాత ఏపిఆర్‌జెసి, ఆర్‌డిటి సెట్, పాలిసెట్, అగ్రిసెట్ తదితర అర్హత పరీక్షల్లో విజయం సాధించడానికి అనంతపురంలోని అభయ ఫౌండేషన్ సిసిఎస్ క్యాంపస్‌లో 30 రోజులు విలువలతో కూడిన ఉచిత గురుకుల ఇవ్వడం జరుగుతుంది. మొత్తం 12 కేంద్రాల్లో 2652 మంది విద్యార్థులు ఆన్‌లైన్‌లో పరీక్షలు రాయగా 180 మందిని ఎంపిక చేశారు. ఎంపికైన వారికి ఈనెల 14న అనంతపురంలో ఆఫ్‌లైన్‌లో పరీక్ష నిర్వహించి అర్హత సాధించిన 60 మందికి వసతి, మూడు పూటల భోజనం, విద్యా సామాగ్రినిఅభయ ఫౌండేషన్ అందిస్తూ, నిస్వార్థ ఫౌండేషన్ ద్వారా ఉత్తమ ప్రభుత్వ టీచర్లచే శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. ఈ 60 వందికి వచ్చే ఏప్రిల్ 25 నుంచి గురుకుల శిక్షణ ఇవ్వడం జరుగుతుందని వ్యవస్థాపకులు తాటికొండ వెంకట్, చంద్రశేఖర్, శ్రీనివా సరావు, రాజేష్, శ్రీనివాస్, శైజల తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిఈబి సెక్రెటరీ లోకేశ్వరరెడ్డి, ఏపివో మారుతి తదితరులు పాల్గొన్నారు.

ఫలితాలను విడుదల చేస్తున్న జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి

ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించండి - జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్

శ్రీసత్యసాయి జిల్లా, జనవరి 17, ప్రభాతవార్త ప్రతినిధి:
శ్రీసత్యసాయి జిల్లా నందు పరిశ్రమల స్థాపనకు ఔత్సాహిక పారిశ్రమిక వేత్తలను ప్రోత్సహించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో డిస్ట్రిక్ట్ ఇండస్ట్రీయల్ అండ్ ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ కమిటీ సంబంధిత శాఖాధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. పరిశ్రమల స్థాపన ద్వారానే ఆర్థిక ప్రగతి సాధ్యమౌతుందని, వేలాది మంది నిరుద్యోగ యువతకు ఉపాధి లభించడంతో పాటు జిల్లా ఆర్థిక పరిస్థితి కూడా మెరుగు పడుతుందన్నారు.
రాష్ట్ర ప్రభుత్వ పారిశ్రామిక అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నదని, జిల్లాలో అగ్రికల్చర్, హర్టికల్చర్ ఎక్కువగా సాగుతుందని, దీనికిసంబంధించి షెడ్ల నిర్మాణం, ఎక్స్‌పోర్ట్ తదితర అన్ని పరిశ్రమలు నెలకొల్పేందుకు ఎవరైనా ముందుకు వస్తే వారికి పూర్తిగా సహకరించాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. వైఎస్ఆర్ జగనన్న బడుగువికాసం, ఎస్సి, ఎస్టి పారిశ్రామి వేత్తలను ప్రోత్సహించేందుకు కోటి రూపాయల వరకు ప్రోత్సాహకాలు ఇస్తున్నట్లు వెల్లడించారు. పెట్టుబడి రాయితీ, స్టాంపు డ్యూటీ, వడ్డీరాయితీ, క్వాలిటీ సర్టిఫికేషన్, పేటెంట్ రుసుముల్లో రాయితీలు ఇలా ఎన్నెన్నో ప్రోత్సహకాలు ఎస్సి, ఎస్టి పారిశ్రమిక వేత్తలకు లభిస్తున్నాయన్నారు. సింగిల్ డెస్క్ పోర్టల్‌లోని అపికేషన్లను పెండింగ్‌లో లేకుండా చూడాలని, అగ్నిమాపక, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్, కాలుష్య నియంత్రణ మండలి అధికారిని, ఫ్యాక్టరీస్, లీగల్ మెట్రాలజీ శాఖలను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ చాంద్ బాషా, డిపిఓ విజయ్‌కుమార్, పెనుకొండ డివిజనల్ పంచాయతీ అధికారి శివారెడ్డి, నాగార్జున వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

వైసిపి ఆగడాలను అడ్డుకుంటాం
- వైను.. మైను.. సాండ్ అక్రమాలపై ఉద్యమిస్తాం - క్షేత్రస్థాయిలో పార్టీ బలోఎపేతంపై ప్రత్యేక దృష్టి
- బూత్ లెవెల్ నుంచి కేడర్ నిర్మిస్తాం - యువశక్తి విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు
- జనసేన జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూధన్‌రెడ్డి

అనంతపురం అర్బన్, జనవరి 17 ప్రభాతవార్త
అధికార వైసీపీ ఆగడాలను అడ్డుకుంటాం.. ప్రజా క్షేత్రంలో మైను, మైను.. సాండు అక్రమాలపై ఉద్యమి స్తామని జనసేన జిల్లా అధ్యక్షులు, అనంతపురం అర్బన్ నియోజకవర్గం ఇన్‌చార్జ్ టిసి వరుణ్ రాష్ట్రప్రధాన కార్యదర్శిచిలకం మధుసూధన్‌రెడ్డి అన్నారు. మంగళవారం సప్తగిరి సర్కిల్‌లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు జనసేన కార్యవర్గ సమావేశానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. అధికార వైసీపీ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయి అన్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌ను చూస్తుంటే వైకాపా నేతల్లో భయం మొదలైందన్నారు. జనసేన పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడంపై ప్రత్యేక దృష్టి సారించామని, అందులో భాగంగా బూత్ లెవెల్ నుంచి క్యాడర్ నిర్మిస్తామన్నారు. కార్యక్రమంలో తాడిపత్రి నియోజకవర్గ ఇన్‌చార్జ్ శ్రీకాంత్‌రెడ్డి, రాయదుర్గం నియోజకవర్గ ఇన్‌చార్జ్ మంజునాథ్‌గౌడ్, హిందూపురం నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆకులు ఉమేష్, ప్రాంతీయ మహిళా కమిటీ సభ్యులు పెండ్యాల శ్రీలత, జిల్లా ఉపాధ్యక్షులు జయరాంరెడ్డి, అంకె ఈశ్వరయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శిలు దాసరి రామాంజినేయులు, కుమ్మర నాగేంద్ర, అబ్దుల్, కార్యదర్శిలు రాపా ధనుంజయ్, సంజీవరా యు డు, కిరణ్‌కుమార్, సిద్దు, మారేష్, జయమ్మ, విజయ్‌కుమార్, ముప్పూరి కృష్ణ, కృష్ణమూర్తి దూది రామాంజినేయులు, తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న జనసేన నాయకులు

అంగరంగ వైభవంగా తెప్ప మహోత్సవం
- తెప్పతిరుణాల ఉత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే సిద్దారెడ్డి

నల్లచెరువు, జనవరి 17, ప్రభాతవార్త:
మండల పరిధిలోని పంతులచెరువు గ్రామ పంఛాయతీలోని పంతులచెరువు కట్ట గంగమ్మ తెప్ప తిరుణాల ఉత్సవాలు గ్రామస్తులు ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమానికి కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దారెడ్డి, వాల్మీకి పవన్‌కుమార్‌లు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పంతులచెరువు సర్పంచ్ స్వర్ణల త, రమణారెడ్డిల ఆధ్వర్యంలో గజమాలతో ఘనస్వాగతం పలికి దుశ్శాలువతో సన్మానించారు. పంతుల చెరువు కట్టమీ ద శ్రీ గంగమ్మ స్వామి తెప్పమహోత్సవం అంగరంగ వైభవంగా మంగళ వారం జరిగింది. చెరువు కట్ట సమీపంలో మొత్తం అమ్మవారి నామస్మ రణలతో మార్మోగింది. కార్యక్రమానికి భక్తులు వేలాదిగా పాల్గొన్నారు. ఎమ్మెల్యే సిద్దారెడ్డి తెప్పమ హోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుండి అమ్మవారికి సాంప్రదాయబద్ధంగా ప్రత్యేక పూజలు నిర్వహించి మధ్యాహ్న సమయంలో అమ్మవారి పవిత్ర కలశం దీపంను పల్లకిలో తీసుకువచ్చి చెరువులో ప్రత్యేక పుష్పాలతో అలంకరించిన తెప్పపై కూర్చోబెట్టి శాస్త్రోత్సకంగా పూజలు నిర్వహించారు. జ్యోతిని నీటిలోకి వదిలి అమ్మవారి జ్యోతిని వేలాది మంది భక్తులు దర్శించుకున్నారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెప్పోత్సవానికి విచ్చేసిన భక్తులకు తెప్ప తిరుణాల మహోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. గత పది రోజుల నుండి నిర్విరామంగా శ్రమిస్తూ ఈ మహోత్సవానికి ఇంత ఘనంగా ఏర్పాట్లు చేసిన ప్రతి ఒక్కరికి పేరు పేరుగా ధన్యవాదాలు తెలిపారు. అలాగే ఈ ఉత్సవానికి సహకరించిన ప్రతి సభ్యుడికి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. గతంలో 19 సంవత్సరాల క్రిందట పంతులచెరువు తెప్ప తిరుణాల మహోత్సవం నిర్వ హించడం జరిగింది. నేడు వైభవంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత పంతులచెరువు గంగమ్మ దేవత ఆశీర్వచనంతో హంద్రీనివా నీటి ద్వారా ఆరు నెలల పాటు నీటిని విడుదల చేసి పంతుల చెరువును మూడు సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం కూడా మరువ పొంగిస్తూ మరి ఈనాడు తెప్పతిరుణాల మహోత్సవాన్ని ఘనంగా నిర్వ హించుకుంటున్నామన్నారు. ఆ తల్లి చల్లని దీవెనలు జగనన్నపై ఎల్లవేళలా ఉండాలని, అలాగే వచ్చని పాడిపంటలతో రైతాంగమంతా సుఖ సంతోషాలతో జీవించాలని, ప్రజలందరికి ఆయు ఆరోగ్యాలను ప్రసాదించాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. తెప్పతిరుణాల మహోత్సవం నిర్వహణకు ఎమ్మెల్యే సిద్దారెడ్డి రూ.50వేల రూపాయలు అందజేసినందుకు తెప్పతి రుణాల మహోత్సవ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేకు కృతజ్ఞ తలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రమణారెడ్డి, జెడ్పిటిసి అనితమ్మ విశ్వనాథరెడ్డి, వైస్ ఎంపిపి నారాయణస్వామి, బిసిస్టేట్ డైరెక్టర్ డాక్టర్ శంకర్, జిల్లాప్రధాన కార్యదర్శి లక్ష్మీపతి యాదవ్, బిసి కార్పోరేషన్ డైరెక్టర్ దశరథరా మయ్యనాయుడు, సింగిల్‌విండో అధ్యక్షులు జయచంద్రారెడ్డి, కల్లిపల్లి శ్రీనివా సులు, మండల సర్పంచ్‌లు శ్రీనాథ్‌రెడ్డి, సమీవుల్లా, యువనాయకులు సానే హరినాథ్‌రెడ్డి, పంతులచెరువు తెప్ప తిరుణాల ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

గంగమ్మకు జ్యోతి ప్రదర్శన ఇస్తున్న దృశ్యం

తెప్ప మహోత్సవంలో జ్యోతి దర్శనం చేసుకుంటున్న ఎమ్మెల్యే

నేడు ఎన్టీఆర్ 27వ వర్ధంతి
- రక్తదాన శిభిరం, పలు కార్యక్రమాలు నిర్వహణ - మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్‌చౌదరి

అనంతపురం అర్బన్, జనవరి 17 ప్రభాతవార్త
.తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని ప్రపంచ నలుమూలలా చాటిన మహోన్నత వ్యక్తి నందమూరి తారక రామారావు ఆయన వర్ధంతి సందర్భంగా పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు మాజీ శాసనసభ్యులు వైకుం ఠం ప్రభాకర్ చౌదరి పేర్కొన్నారు. బుధవారం 27వ వర్ధంతి పురస్కరించుకుని నగరంలో ఉదయం 9 గంటలకు తెలుగు యువత, అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో జిల్లా ప్రజా పరిషత్ వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి, పూలమాలలు వేసి నివాలులు అర్పించనున్నారు. అనంతరం తొమ్మిదిన్నర గంటలకు ఆర్ట్స్ కళాశాల ఎన్టీఆర్ విగ్రహం వద్ద విగ్రహ కమిటీ ఆధ్వర్యంలో కార్యక్రమం ఉంటుందన్నారు. 10 గంటలకు ఎన్టీఆర్ విగ్రహం శిల్పారామం వద్ద రాజీవ్ కాలనీ పార్టీ కమిటీ ఆధ్వర్యంలో కార్యక్రమం, తిరిగి 11 గంటలకు లలిత కళాపరిషత్‌లో రక్తదాన శిభిరం, సాయంత్రం గణేష్ డ్యాన్స్ అకాడమి ఆధ్వర యంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వ